
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి వార్త సంచలనం




హైదరాబాద్ , విజయవాడ | సంపుటి : 01 సంచిక : 80 | శనివారం , ఏప్రిల్ 25 , 2026 , | పేజీలు -8 | వెల : 2 /-

# చర్చలతోనే పరిష్కారం..

## ప్రాణాలు తీసుకోవద్దు: ఆర్టీసీ నేతలతో భట్టి విక్రమార్క

**మంత్రుల బృందంతో జేఏసీ నేతల భేటీ**

**డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన మల్లు భట్టి**

**ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ**



**హైదరాబాద్,ఏప్రిల్24 :** ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సచివాలయంలో మంత్రుల బృందంతో కలిసి జేఏసీ నేతలతో భేటీ అయిన ఆయన, సమస్యలు ఎంత క్లిష్టమైనా చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని, ప్రాణాలు తీసుకోవడం సరైన నిర్ణయం కాదని హితవు పలికారు. ఇది మనందరి 'ప్రజా ప్రభుత్వం' అని, ఎవరినీ శత్రువులుగా చూసే స్వభావం తమకు లేదని స్పష్టం చేశారు. **మిగతాది 2లో...**

# హుగ్లీ నదిలో ప్రధాని విహారం

**బెంగాలీల్లో గంగానదికి ప్రత్యేకత ఉంది**

**ఎక్స్ వేదికగా ఫోటోలు పంచుకున్న మోడీ**



**కోల్‌కతా,ఏప్రిల్24 :** ప్రధాని నరేంద్ర మోదీ పశ్చిమ బెంగాల్లో పర్యటిస్తున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని హుగ్లీ నదిలో బోట్ రైడ్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా కెమెరాను చేతపట్టి నది అందాలను క్లిక్‌మనిపించారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఆయన ఎక్స్‌లో పంచుకున్నారు. హుగ్లీ నది బెంగాల్ సంస్కృతితో ముడిపడి ఉందని మోదీ పేర్కొన్నారు. బెంగాలీల జీవితాల్లో గంగానదికి ఒక ప్రత్యేక స్థానం ఉందని, దాని జలాలు ఒక ప్రాచీన నాగరికత స్ఫూర్తిని మోసుకెళ్తాయన్నారు. ఉదయం హుగ్లీ నది తీరంలో కొంత సమయం**మిగతాది 2లో...**

# బీజేపీలోకి రాఘవ్ చద్దా

**ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ..**

**మూడింట రెండొంతుల మంది ఆప్ రాజ్యసభ ఎంపీలతో కలిసి బీజేపీలో విలీనం!**

**పార్టీ తన ఆశయాలకు దూరమైందంటూ చద్దా విమర్శలు**

**రాజ్యసభ ఉపనేత పదవి నుంచి తొలగింపే కారణమని ప్రచారం**



**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి భారీ రాజకీయ ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరు, కీలక నేత, రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా బీజేపీలో చేరనున్నట్లు సంచలన ప్రకటన చేశారు.

**మిగతాది 2లో...**

# ఆర్టీసీ కార్మికులకు రేవంత్ తీరని ద్రోహం

**రేవంత్ నిర్లక్ష్యమే శంకర్ గౌడ్‌ను బలితీసుకుంది**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్,ఏప్రిల్24 :**

వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసి డ్రైవర్ శంకర్ గౌడ్‌ది ఆత్మహత్య కాదు.. అది ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రెండున్నరేళ్లుగా సీఎం రేవంత్ ఆర్టీసి కార్మికులకు చేస్తున్న తీరని ద్రోహాన్ని తట్టుకోలేకే శంకర్ గౌడ్ బలవన్మరణానికి పాల్పడ్డారని అన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణకు, తోటి కార్మికుల హక్కుల సాధనకు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ శంకర్ గౌడ్ పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లి నివాళులు అర్పించేందుకు కూడా అనుమతించకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ మండిపడ్డారు. పు÷-టటెడు దుఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితోపాటు, బీఆర్ఎస్ నేతలు, ఆర్టీసీ కార్మికులు, కార్మిక సంఘాల నేతలను నర్సంపేటలో అరెస్టుచేయడం చాలా దారుణమని అన్నారు. **మిగతాది 2లో...**



# ఆర్టీసీ సమ్మెకు బలయిన శంకర్‌గౌడ్

**పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం**

**చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి**

**సిఎం రేవంత్ సంతాపం, మంత్రి పొన్నంల సంతాపం**



**హైదరాబాద్,ఏప్రిల్24 :**
ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చెందారు. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. అపోలో ఆస్పత్రిలో శంకర్ గౌడ్ మృతదేహానికి పోస్టుమార్టం పూర్తైంది. **మిగతాది 2లో...**


# మహిళా బిల్లుపై అసెంబ్లీలో చర్చ

**వ్యతిరేకించిన పార్టీల తీరును ఎండగతాం**

**ఎన్‌డిఎ నేతలతో చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్**

**అమరావతి,ఏప్రిల్24**

చట్టసభల్లో మహిళ రిజర్వేషన్ బిల్లుపై ఇండియా కూటమి వైఖరిని ప్రజలకు ముఖ్యంగా మహిళలకు వివరించాలని ఎన్డీయే కూటమిలోని పార్టీల నేతలకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతిలో ఎన్డీయే నేతలు, ఆయా పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. అందులో ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీతోపాటు ఇతర భాగస్వామ్య పక్షాల వైఖరిని ప్రజలకు వివరించాలని సీఎం చంద్రబాబును పీవీఎన్ మాధవ్ కోరారు. అందుకు సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. రాబోయే 10 రోజుల్లో **మిగతాది 2లో...**



# ఏడుగురు ఐపిఎస్‌ల బదిలీలు

**హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా శిఖాగోయల్**

**ఫ్యూచర్ సిటీ కమిషనర్‌గా తరుణ్ జోషి**



2లో.


# నేడు పార్టీపేరును ప్రకటించనున్న కవిత

**కార్యకర్తల సమక్షంలో జెండా, ఎజెండా వెల్లడి**

**తెలంగాణ ప్రజా జాగృతి అంటూ ప్రచారం**

**హైదరాబాద్,ఏప్రిల్24 :**

తెలంగాణలో మరో కొత్త పార్టీ పురుడుపోసుకుంటుంది. శనివారం కవిత కొత్త పార్టీ ప్రకటించబోతున్నారు. పార్టీ పేరు ప్రకటన విడుదల కాబోతున్నది. శనివరాం ఉదయం 10 గంటలకు.. కవిత తన పార్టీ పేరును ప్రకటించబోతున్నారు. జెండా, ఎజెండా విడుదల చేయబోతున్నారు. **మిగతాది 2లో...**



# ప్రజాపాలన ప్రత్యేక కార్యక్రమాలు అమలు

**10 థీమ్ లపై శాఖల వారీగా కార్యక్రమాలు -డ్రగ్స్ అడ్డుకట్టకు పిల్లలు, యువతలో చైతన్యం**

**హైదరాబాద్,ఏప్రిల్24:**
ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా 10 థీమ్ లతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో విస్తృత స్థాయిలో కార్యక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలను ఆయా కార్యక్రమాల్లో భాగస్వాములను చేసి, థీమ్ ల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో ఇప్పటివరకు పరిశుభ్రత-ఫైళ్ల పరిష్కారం, ఆరోగ్యం, ఆరైవ్- ఆలైవ్ కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. **మిగతాది 2లో...**



# ఆర్టీసీ సమ్మెకు బలయిన శంకర్‌గౌడ్

(మొదటి పేజి తరువాయి)

బంధువులకు శంకర్ గౌడ్ మృతదేహాన్ని అప్పగించారు. స్వస్థలానికి శంకర్ గౌడ్ మృతదేహం తరలించారు. గురువారం ఆర్టీసీ డ్రైవర్ పెట్రోల్ పోసుకొని నిప్పంటిచుకున్న విషయం తెలిసిందే. గత రెండ్రోజులుగా ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. ఈ సమ్మెలో భాగంగా గురువారం రాష్ట్రంలోని అనేక చోట్ల కార్మికులు నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలోనే వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సమ్మెలో పాల్గొన్న శంకర్‌గౌడ్(55) పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఆయనను వెంటనే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే 80 శాతం కాలినగాయాలు కావడంతో హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందారు. అత్యక్రియలకు ప్రముఖ రాజయకీయ నాయకులు హాజరుకానున్నారు. మరోవైపు.. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ బలవన్మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం, మనోబలం కలగాలని ప్రార్థించారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఆ కుటుంబాన్ని దు:ఖసాగరంలో ముంచిందని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేస్తుందని గుర్తు చేశారు. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఆర్టీసీ కార్మికులు ఆందోళన చెందవద్దని క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

# బీజేపీలోకి రాఘవ్ చద్దా

(మొదటి పేజి తరువాయి)

తనతో పాటు మూడింట రెండొంతుల మంది ఆప్ రాజ్యసభ సభ్యులు కూడా బీజేపీలో విలీనం కానున్నారని చెప్పడం సంచలనం సృష్టించింది. ఈరోజు ఢిల్లీలో సీనియర్ ఎంపీలు అశోక్ మిట్టల్, సందీప్ పాఠక్‌లతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాఘవ్ చద్దా ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "15 ఏళ్లుగా ఆప్‌కు అంకితభావంతో పనిచేశాను. కానీ ఒకప్పుడు అవినీతి నిర్మూలన నినాదంతో అధికారంలోకి వచ్చిన పార్టీ ఇప్పుడు నిజాయతీ రాజకీయాలకు దూరమైంది. నేను సరైన వ్యక్తినే, కానీ తప్పుడు పార్టీలో ఉన్నాను. అందుకే పార్టీకి దూరమై ప్రజలకు దగ్గరవుతున్నాను" అని వ్యాఖ్యానించారు. ఆప్‌కు రాజ్యసభలో మొత్తం 10 మంది సభ్యులు ఉండగా, వారిలో మూడింట రెండొంతుల మంది తనతో పాటు బీజేపీ వైపు వస్తున్నారని చద్దా పేర్కొన్నారు. వీరిలో ప్రముఖ క్రీడాకారుడు హర్భజన్ సింగ్, స్వాతి మాలివాల్ వంటి వారు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా పార్టీలో రాఘవ్ చద్దా అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇటీవల ఆయన్ను రాజ్యసభలో ఆప్ ఉప నాయకుడి పదవి నుంచి తొలగించి, ఆ స్థానంలో అశోక్ మిట్టల్‌ను నియమించారు. ఈ పరిణామం పార్టీ అంతర్గత విభేదాలను బహిర్గతం చేసింది. ఈ నేపథ్యంలోనే చద్దా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇప్పటికే పలు సవాళ్లను ఎదుర్కొంటున్న కేజ్రీవాల్ నాయకత్వానికి ఈ పరిణామం మరింత ఇబ్బందికరంగా మారింది.

# మహిళా బిల్లుపై అసెంబ్లీలో చర్చ

(మొదటి పేజి తరువాయి)

ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ సమావేశాల వేదికగా 'ఈ అంశం' పై చర్చిద్దామన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ మినహా అన్ని పక్షాలు సమర్థించాయని ఆయన గుర్తు చేశారు. మహిళ రిజర్వేషన్ బిల్లును మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని వివరించారు. 2023లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై మోదీ ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. ఊాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఒక కమిటీని నియమించినట్లు సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, జనసేన పార్టీ నేత, మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ కమిటీలో ఉంటారని పేర్కొన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ.. ఇప్పటికే నిడదవోలులో నిరసన ర్యాలీ నిర్వహించిన విషయాన్ని పీవీఎన్ మాధవ్ ప్రస్తావించారు. ప్రతి ఎమ్మెల్యే.. తన అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రెస్ మీట్ పెట్టి ఈ అంశాన్ని వివరించాలని నేతలకు సూచించారు. అదే విధంగా త్వరలో ఆ అంశాన్ని ప్రజలకు వివరించేందుకు మూడు ప్రాంతాలు.. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలో బహిరంగ సభలు ఏర్పాటు చేయాలని ఈ టెలి కాన్ఫరెన్స్‌లో కూటమి నేతలు నిర్ణయించారు.

# హుగ్లీ నదిలో ప్రధాని విహారం



(మొదటి పేజి తరువాయి)

గడిపినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో నదిలో పడవ నడిపేవారితో పాటు, ఉదయపు నడకకు వచ్చిన వారితో కాసేపు ముచ్చటించినట్లు తెలిపారు. పడవ నడిపేవారి శ్రామిక శక్తిని ఈసందర్భంగా మోదీ కొనియాడారు. ఎన్నికల్లో గెలిపిస్తే.. పశ్చిమ బెంగాల్ అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హుగ్లీ నది ఒడ్డున తాను వెచ్చించిన సమయం చాలా ప్రత్యేకమైనదని మోదీ మరో పోస్టులో పేర్కొన్నారు. చరిత్రాత్మక విద్యాసాగర సేతు, హావ్‌డా వంతెనను దగ్గరగా చూడటం ఆనందంగా ఉందన్నారు.

--------------------

# ఏడుగురు ఐపిఎస్‌ల బదిలీలు

## హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా శిఖాగోయల్

## ఫ్యూచర్ సిటీ కమిషనర్‌గా తరుణ్ జోషి

**హైదరాబాద్,ఏప్రిల్24**

రాష్ట్రంలో ఏడుగురు సీనియర్ ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు సీఎస్ రామకృష్ణా రావు ఉత్తర్వులు జారీ చేశారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా శిఖాగోయల్ నియమితులయ్యారు. విజిలెన్స్ డీజీగా డీఎస్ చౌహాన్ బదిలీ అయ్యారు. మల్టిజోన్ 2 ఐజీగా షానవాజ్ ఖాసిం నియిమితులయ్యారు. ఆయన పోలీసు పర్సనల్ ఐజీగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు. ఫ్యూచర్ సిటీ కమిషనర్‌గా తరుణ్ జోషి నియమితులయ్యారు. డ్రగ్స్ కంట్రోల్ డీజీగా అవినాష్ మొహంతిని నియమిస్తూ, ఆయనకు ఏసీబీ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇకపోతే మల్కాజిగిరి పోలీసు కమిషనర్‌గా బి.సుమతి, ఐజీ కార్తికేయకు ఎస్ఐబీ ఐజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

# ఆర్టీసీ కార్మికులకు రేవంత్ తీరని ద్రోహం

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో అక్రమంగా అరెస్టు చేసిన వారందరినీ బేషరతుగా విడుదల చేయడంతోపాటు, శంకర్ గౌడ్ కుటుంబసభ్యులు, ఆర్టీసి కార్మికుల విజ్ఞప్తిమేరకు ఆర్టీసి డిపో వద్ద నివాళులు అర్పించే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కారు రాక్షసత్వం వల్ల కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల పరిహారం చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అలాగే శంకర్ గౌడ్ గారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి అన్నివిధాలా ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్నా, కనీసం సోయి లేని సర్కారు అంతులేని నిర్లక్ష్యం వల్లే ఇవాళ ఉద్యమం నాటి దృశ్యాలు, ఆత్మబలిదానాలు చేసుకునే పరిస్థితులు చూస్తున్నామని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల వేళ సవాలక్ష హామీలిచ్చిన రేవంత్ రెడ్డి కనీసం ఒక్కటంటే ఒక్కటి కూడా ఇప్పటికీ నెరవేర్చకపోవడంతోనే ఆర్టీసీ కార్మిక లోకం ఇవాళ తీవ్ర నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతోందని కేటీఆర్ అన్నారు. ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్రలను ఇకనైనా మానుకుని ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి, ఇచ్చిన హామీలను, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. రాష్ట్రంలో ఒకేరోజు ముగ్గురు ఆర్టీసీ డ్రైవర్లు ఆత్మహత్య ప్రయత్నాలు చేసిన సంఘటన తెలంగాణ చరిత్రలో ఓ చీకటి రోజుగా మిగిలి ఉంటుందని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో ఏకకాలంలో ఇన్ని బాధాకరమైన సంఘటనలు జరిగినా మానవత్వం లేని కాంగ్రెస్ సర్కారులో కనీసం చలనం లేకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఆర్టీసీ కార్మిక సోదరుల్లారా.. దయచేసి మనోధైర్యాన్ని కోల్పోకండి. మీ పోరాటాలకు బీఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ నిరంకుశ కాంగ్రెస్ సర్కారు, ఈ అసమర్థ ముఖ్యమంత్రి మెడలు వంచి ఆర్టీసీ కార్మికుల న్యాయమైన హక్కులను సాధించే వరకూ మనమంతా కలిసి సంఘటితంగా ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు.

--------------------

# నేడు పార్టీపేరును ప్రకటించనున్న కవిత

(మొదటి పేజి తరువాయి)

తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు కాబోతున్నది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, కామ్రేడ్ పార్టీలకు ధీటుగా పోరాటానికి సిద్ధం అవుతున్న కవిత పార్టీ ప్రకటన ఎలా ఉండబోతుంది అనేది ఉత్కంఠ రేపుతోంది. కవిత పార్టీకి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్ అద్వయ కన్వెన్షన్ సెంటర్ వేదికగా బహిరంగ సభలో కవిత తన పార్టీ పేరును ప్రకటించబోతున్నారు. ఈ సభకు సుమారు 30 వేల మంది జన సమీకరణ చేస్తున్నట్లు జాగృతి శ్రేణులు తెలిపారు .మేడ్చల్ సభలోనే కవిత పార్టీ పేరు జెండా, ఎజెండాను ప్రకటించనున్నారు. కవిత పార్టీ పేరు 'తెలంగాణ ప్రజా జాగృతి', 'తెలంగాణ ప్రజా వికాస సమితి' అంటూ జోరుగా ప్రచారం సాగుతోంది. ఈమేరకు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశారు. గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులతో కవిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. తెలంగాణ జాగృతి పేరుతోనే ఇప్పటికే చేరికలు ప్రారంభమయ్యాయి. బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాబురావు, పలువురు కార్యకర్తలు కవిత సమక్షంలో పార్టీలో చేరారు. జాగృతి జనం బాట కార్యక్రమంతో పార్టీకి సంబంధించిన గ్రౌండ్ వర్క్‌ను ఆమె పూర్తి చేశారు. అటు అధికార పార్టీ కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ పార్టీ నీ ,మరోవైపు బిజెపిని టార్గెట్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు కవిత. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు కవిత. కవిత పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు నాంది పలకనున్నారు. ఇంటిపార్టీతో బందం తెంచుకున్న ఆమె తెలంగాణ రాజకీయాల్లో కొత్త జెండా పాతబోతున్నారు. తనకున్న పరిచయాలు, వాక్చాతుర్యంతో ఆమె ముందుకు నడవాలని చూస్తున్నారు. ప్రధానంగా మహిళలను, ఎస్సీ, బిసి వర్గాలను అక్కున చేర్చుకోవడం ద్వారా పార్టీని బలోపేతం చేసేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# ప్రజాపాలన ప్రత్యేక కార్యక్రమాలు అమలు

(మొదటి పేజి తరువాయి)

ఈ నెల 26 వరకు సంక్షేమం పై కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఏప్రిల్ 27 నుండి మే నెల 2 వ తేదీ వరకు పిల్లల భద్రత లో భాగంగా డ్రగ్స్ కు అడ్డుకట్ట వేయుటకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై విద్యార్థులు, యువత, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారు. మే 4 నుంచి 10 వరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, రెవెన్యూ, విద్యుత్, నీటి పారుదల అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అభివృద్ధికి విద్య దిక్సూచిగా నిలుస్తుందనే సంకల్పంతో మే నెల 11 నుంచి 16 వరకు విద్య యొక్క ప్రాధాన్యత, ప్రామాణిక విద్యను అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పై విద్యార్థులు, తల్లిదండ్రులను చైతన్య వంతం చేస్తారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో యువత కీలకపాత్ర పోషిస్తుంది. అందులో భాగంగా క్రీడలకు ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతుల ను ఎలా సద్వినియోగం చేసుకోవాలో స్పష్టం చేసేందుకు మే 18 నుంచి 23 వరకు క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అలాగే మే 25 నుంచి 30 వరకు రాష్ట్రంలో ఒక కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయుటకు చేపట్టిన పథకాలపై కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూన్ 1 నుంచి 12 వరకు పర్యావరణం థీమ్ పై కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని , అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంచుటకు ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమనీ ను ప్రభుత్వం నిర్వహిస్తున్నది.

# చర్చలతోనే పరిష్కారం..

(మొదటి పేజి తరువాయి)

గత పదేళ్లలో ఆర్టీసీ చిన్నాభిన్నమైందని, అప్పట్లో కార్మికుల పట్ల పాలకులు కఠినంగా వ్యవహరించారని అన్నారు. తాము అలా చేయబోమని భరోసా ఇచ్చారు. వివిధ రాష్ట్రాల ఎన్నికల ప్రచారం, ఇతర ప్రభుత్వ పనుల వల్ల తాము బిజీగా ఉన్న సమయంలో అకస్మాత్తుగా సమ్మె నిర్ణయం తీసుకోవడం వల్లే శంకర్ గౌడ్ ను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీని బలోపేతం చేసి, కార్మికుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

తెలంగాణలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ అయింది. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ భేటీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు, ప్రత్యేక సీఎస్ వికాస్ రాజ్ కూడా హాజరయ్యారు.

వరంగల్ జిల్లా నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మంత్రులు, జేఏసీ నేతలు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రులు భరోసా ఇచ్చారు. ఏ కార్మికుడు కూడా ఆవేశంతో అనాలోచిత నిర్ణయం తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటిని తక్షణమే అమలు చేయాలని జేఏసీ నేతలు పట్టుబట్టారు.

కార్మికులు లేవనెత్తిన 32 డిమాండ్లలో 29 అంశాలకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రులు తెలిపారు. మిగిలిన మూడు అంశాలపై అధ్యయనం కోసం కొంత సమయం కావాలని అన్నారు. అయితే ఏయే డిమాండ్లు ఎప్పటిలోగా అమలు చేస్తారో లిఖితపూర్వక హామీ ఇవ్వాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు.

**శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.10 లక్షలు, ఉద్యోగం**

ఆత్మహత్య చేసుకున్న డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది. స్థానిక ఆర్డీవో ఉమారాణి ఆయన మృతదేహానికి ఈరోజు నివాళులర్పించారు. అనంతరం ఈ ప్రకటన చేశారు. పరిహారంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఆర్టీసీలో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు, నర్సంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వ్యక్తిగతంగా రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు.

# నర్సంపేటకు వెళుతుండగా, సబితా ఇంద్రారెడ్డి, వినోద్ కుమార్ అరెస్టు

**అరెస్టు చేసి రఘునాథపల్లి స్టేషన్‌కు తరలించిన పోలీసులు**

**పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు**

**ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు**

**నర్సంపేట**

వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నం చేసి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. శంకర్ గౌడ్ మృతదేహానికి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళుతున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో అరెస్టు చేశారు.

మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారిని



రఘునాథపల్లి పోలీసులు అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌కు పెద్ద ఎత్తున చేరుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నర్సంపేట వెళుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను స్టేషన్ ఘనపూర్ పోలీసులు మార్గమధ్యంలో ఆపి, అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఇదిలా ఉండగా, నర్సంపేటలో శంకర్ గౌడ్ మృతదేహాన్ని డిపో వరకు తీసుకువెళ్లడానికి కార్మికులు ప్రయత్నించారు. డిపో వద్ద ఆయనకు నివాళులు అర్పిస్తామని వారు తెలిపారు. అయితే అందుకు పోలీసులు నిరాకరించారు. దీంతో పోలీసులు, కార్మికుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. శంకర్ గౌడ్ మృతదేహాన్ని డిపోకు తరలించి, కార్మికులు ఆయనను కడసారిగా చూసి నివాళులు అర్పిస్తామని చెబుతుంటే పోలీసులకు వచ్చిన ఇబ్బంది ఏమిటని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఆయన వరంగల్ పోలీస్ కమిషనర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులు, కార్మికుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. 22 ఏళ్లకు పైగా నర్సంపేట ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న శంకర్ గౌడ్ మృతదేహానికి కార్మికులు డిపో వద్ద నివాళులు అర్పిస్తేనే ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని అన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

**- ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, మల్ రెడ్డి రామ్ రెడ్డి తో కలిసి వికలాంగులకు స్కూటీల పంపిణీ చేసిన -- మధుయాష్కిగౌడ్.**



**ఎల్బీనగర్, ఏప్రిల్ 24,తేహెల్కాన్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, వికలాంగుల కార్పొరేషన్ ఆధ్వర్యంలో కొత్తపేటలోని రాధా మానసిక వికలాంగుల సంస్థలోఏర్పాటు చేసిన దివ్యాంగులకు వాహనాల ( త్రి చక్ర స్కూటీ లు ) పంపిణీ కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి తో కలిసి హాజరై ఎల్బీనగర్ నియోజకవర్గం లోని పలువురు లబ్ధిదారులకు సదరు వాహనాలను అందజేశారు. అంతేకాకుండా దివ్యాంగులకు హెల్మెట్లను అందజేశారు.శిశు సంక్షేమ శాఖ సిబ్బందికి ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా వికలాంగులకు వాహనాలను అందజేసిందని పేర్కొన్నారు. స్వయం ఉపాధి లో భాగంగా మైనారిటీలకు కూడా కుట్టుమిషన్లు, ఈ- స్కూటర్లను కూడా ప్రభుత్వం అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంను సమాంతరంగా కొనసాగిస్తున్నదన్నారు. ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం పంపిణీ, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు.. తదితర పేదల సంక్షేమం కోసం పథకాలను తీసుకువచ్చి అమలు చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో సిడిపిఓ రేణుక, డిడిఆర్ సి రమేష్,సూపర్ ఇండెంట్ ఇమ్రానుద్దీన్, ఇతర అధికారులు వనజ, గీత, చంద్ర పావని, యాదగిరి, శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్ గౌడ్, రాగుల వెంకటేశ్వర రెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్,సురేందర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి,వేణుగోపాల్ యాదవ్, చెన్న గోని రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, పన్యాల జయపాల్ రెడ్డి, మెగావత్ గణేష్ నాయక్, దేవాలయ కమిటీల డైరెక్టర్లు భవాని శంకర్, దిండు ప్రవీణ్ గౌడ్, నాయకులు బద్రీనాథ్,భీమిడి రామకృష్ణ రెడ్డి, కృపాకర్ రెడ్డి, గణేష్ రెడ్డి, బొగ్గరాపు శరత్, చెరుకు చిరంజీవి,ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, షరీఫ్, దాము మహేందర్ యాదవ్, ఆల వెంకట్ రెడ్డి, బొగ్గారపు వరుణ్,శ్రీనాథ్, కొండోజు శ్రీనివాస్, వసంత, సునీల్ బాబు, జాంగిర్ బాబా గౌడ్, నాగార్జున రెడ్డి, విజయ రంగ, సురేష్ యాదవ్, పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులు అధైర్య పడకుం డా పోరాడి హక్కులు సాధించు కోవాలి.డీలిమిటేషన్ బిల్లు ప్రజా స్వామ్యానికి ప్రమాదకరం.సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి.






**యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:** ఆర్టీసీకార్మికులు ఆధైర్య పడి ఆత్మ హత్యలు చేసుకోవద్దని తెగించి పోరాడి తమ హక్కులను సాధిం చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు పిలుపునిచ్చారు.శు క్రవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం పెరబోయిన మహేంద ర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం విలీ నం చేయాలని కార్మికులపై కక్షసా ధింపు చర్యలను మానుకోవాలని ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరి ష్కారం అయ్యేవరకు సిపిఐ వారికి అండగా ఉంటుంది అని అయన అన్నారు.డీలిమిటేషన్ బిల్లు ప్రజాస్వామ్య నికి ప్రమాదకరమని,నియంత్రత్వా న్ని ప్రజాస్వామ్యం ఓడించిందని, డీలిమిటేషన్ బిల్లు ప్రవేశపెట్టడం దాన్ని ప్రతిపక్షాలు అన్ని ఏకమై బిల్లుని ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడయన్నారు. డీలిమిటేషన్ బిల్లు దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్రమైన ముప్పుగా నిలుస్తోంద న్నారు.ప్రజల ప్రతినిధిత్వాన్ని స మానంగా కల్పించాల్సిన ప్రక్రియ ను రాజకీయ లాభాల కోసం వక్రీ కరించే ప్రయత్నంగా ఈ బిల్లు కనిపిస్తోందని ఏద్దేవా చేశారు. డీలిమిటేషన్ ప్రక్రియ అనేది జనా భా ఆధారంగా నియోజకవర్గాల ను పునర్వ్య వస్థీకరించడం కోసం ఉండాలి,అయితే ఈ బిల్లు ద్వారా కొన్ని రాష్ట్రాలకు అన్యాయం జరి గే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తు న్నాయన్నారు.ముఖ్యంగా దక్షిణ భారత రాష్ట్రాలపై వివక్ష చూపు తూ,ఉత్తర భారత రాష్ట్రాలకు రాజకీయంగా అధిక ప్రాధాన్యత ఇవ్వాలనే కుట్ర అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిఓటు సమా న విలువ కలిగి ఉండాలి.


# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పద్ధతిలో కాంగ్రెస్ కార్యకర్తలకు కట్టబెట్టాలనుకోవడం అప్రజాస్వామికం





**హైదరాబాద్ :** ఎన్నికలు పెడితే ఓటమి ఖాయమనే దొడ్డిదారిన నియామకాలకు క్యాబినెట్ నిర్ణయం .కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లలో మూడు సార్లు రైతుభరోసా ఎగ్గొట్టారు .. పంటలకు పెట్టుబడి సాయం అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం దయగా భావిస్తోంది.కౌలురైతులు, రైతు కూలీలను విస్మరించారు.ై రైతుబీమాను అటకెక్కించారు .. వేల కొద్ది క్లెయిమ్ లు పెండిం గులో పడడంతో రైతు కుటుంబాలు సాయం కోసం ఎదురు చూస్తున్నాయి .వ్యవసాయం చేస్తున్న రైతులు వెనకటి మాదిరిగా కరెంటు ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారు .ఇన్ని కష్టాలు అధిగమించి వ్యవసాయం చేస్తున్న రైతులకు కనీసం ప్రభుత్వం యూరియా అందించడం లేదు.యూరియా కోసం యాప్ తెచ్చి రైతులకు కన్నీళ్లు పెట్టిస్తున్నారు .అన్ని గండాలు దాటుకుని మార్కెట్ కు ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తులు తీసుకువస్తే మద్దతు ధరకు వాటిని కొనుగోలు చేయకుండా వేధిస్తున్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం మీద రైతులు ఆగ్రహంతో ఉన్న నేపథ్యంలో సహకార ఎన్నికలు పెడితే ఓటమి ఖాయం అనే నామినేటెడ్ వైపు ప్రభుత్వం మొగ్గుచూపింది .ఈ వ్యవహారం దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నట్లు ఉందికేసీఆర్ పాలనలో రాజులా బతికిన తెలంగాణ రైతు రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో తన వైభవం కోల్పోయాడు.నాడు అడగకుండానే కేసీఆర్ రైతు బంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత కరెంటు, వందశాతం పంటల కొనుగోళ్లు, సాగునీళ్లు, రైతు వేదికలు నిర్మించి వ్యవసాయానికి ఇతోధికంగా సాయం చేశారు .రైతుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేశారు .కేవలం రెండున్నరేళ్లలో కాంగ్రెస్ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విచ్ఛిన్నం చేసింది .కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే వెంటనే ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేసిన మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

# రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యము.మార్కెట్ చైర్మన్ శ్రీ రేఖ బాబు రావు.



**యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:** మండల అనాజిపురం,రెడ్డి నాయ క్ తండ,పచ్చర్లబోడుతండా,సూరే పల్లి,ఆకుతోటబావి తండ,బొల్లేప ల్లి,నందనం,నామాత్ పల్లి గ్రామం లో ×ఖూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ని ప్రారంభించిన వ్యసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్ శ్రీరేఖ బాబు రావు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ...రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని సరైన ధరకు కొనుగోలు చేయడా నికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చే పట్టిందని చెప్పారు.కనీస మద్దతు ధర మీరా ప్రకారంధాన్యాన్ని కొను గోలు చేస్తూ రైతులకు న్యాయం జరుగుతుందని తెలిపారు.మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుల నుంచే ధాన్యం సేకరించే విధానాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.శాసన సభ్యులు కుంభం అనిల్ కు మార్ రెడ్డి సహకారంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులుకలగ కుండా కొనుగోలు కేంద్రాలలో తాగునీరు, తూకం యంత్రాలు,గన్నీ సంచులు రవాణా సదుపాయాలు అందు బాటులో ఉంచినట్లు తెలిపారు.రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా, తేమ శాతం సరైన స్థాయిలో ఉం చి తీసుకురావాలని సూచించారు ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరితగతిన జమ అ య్యేలా చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టు బడి ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వవ్వసాయా అధికారులు మరియు మార్కెట్ కమిటీ డైరక్టర్లు చిన్నం శ్రీను,పిట్టల రజిత,ఆయా గ్రామాల సర్పంచు లు,వార్డుమెంబర్లు,మండల అధ్య క్షులు ఎలిమినేటి కృష్ణ రెడ్డి,డీసీసీ వైస్ ప్రసిడెంట్ చుక్క స్వామి,బ్లాక్ ప్రెసిడెంట్ చిక్కుల వెంకటేశ్,కాంగ్రె స్ నాయకులు రావి సురేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్ల,మండల అ ధ్యక్షులు మం

# కలం అంకుశమైతేనే..., అక్షరాలు విప్లవాన్ని సృష్టిస్థాయి.

అక్షరాలు అనేవి కేవలం మాటల కూర్పు కాదు. అవి ఆలోచనలకు ఆశ్రయం, సమాజ మార్పుకు దారిచూపే దిక్సూచి. ఒక చిన్న అక్షరం మారితే భావం మారుతుంది. భావం మారితే, సమాజం దిశే మారిపోతుంది. అందుకే జర్నలిజం అనేది వార్తల ప్రసారం మాత్రమే కాదు, అది బాధ్యతతో కూడిన పథం, నిబద్ధతతో నడిచే ప్రయాణం, విలువల కోసం సాగించే యుద్ధం. ఈ కాలంలో ఆశయం లేని అక్షరాలు, లక్ష్యంలేని ఉద్యమాలు పెరిగిపోతే అవి శబ్దాలకే పరిమితం అవుతాయి. కానీ నిజమైన జర్నలిజం అలాంటిది కాదు. అది ప్రజల కష్టాలను ప్రతిబింబిస్తుంది, అన్యాయాన్ని నిలదీస్తుంది, దాచిన సత్యాన్ని వెలికి తీస్తుంది.

అక్షరాలకు ఒక స్పష్టమైన దిశ ఉండాలి.ఆ దిశ సమాజాన్ని ముందుకు నడిపించేదిగా ఉండాలి. ఉద్యమాలకు లక్ష్యం ఉండాలి;ఆ లక్ష్యం ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురాగలిగేదిగా ఉండాలి. జర్నలిస్టుల పాత్ర ఇక్కడే ప్రారంభమవుతుంది.వారి కలం కేవలం కథనాల కోసం కాదు, సమాజానికి విలువలు నేర్పించడానికి. నిజం చెప్పడానికి ధైర్యం కావాలి, కానీ ఆ ధైర్యం విలువలతో కలిసినప్పుడే అది ప్రజల హృదయాల్లో ప్రతిధ్వనిస్తుంది. ఒక జర్నలిస్ట్ తన స్వార్థాన్ని పక్కనపెట్టి ప్రజల ప్రయోజనాలను ముందుంచినప్పుడే అతని అక్షరాలకు విశ్వాసం ఏర్పడుతుంది.ప్రజాస్వామ్యం ఒక నిర్మాణం అయితే జర్నలిజం దానికి కాపలాదారు. ఆ కాపలాదారి చేతిలో ఉన్న కలం అంకుశంలా పనిచేయాలి.అధికారాన్ని అదుపులో ఉంచాలి, తప్పులను ఎత్తిచూపాలి, మూగవారికి గొంతుకగా నిలవాలి.


కలం అధికారానికి దాసోహం అయితే ప్రజాస్వామ్యం బలహీనమవుతుంది; అదే కలం సత్యానికి నిలబడితే ప్రజాస్వామ్యం దృఢంగా నిలుస్తుంది. ఇప్పటి మీడియా రంగం వేగంగా మారుతోంది. పెట్టుబడులు పెరుగుతున్నాయి, కానీ విలువలు తగ్గుతున్నాయనే ఆందోళన పెరుగుతోంది. కొన్నిచోట్ల నిజం కంటే కల్పిత కథలు ఎక్కువగా వినిపిస్తున్నాయి; వాస్తవాల కంటే వాణిజ్య ప్రయోజనాలు ముందుకు వస్తున్నాయి. ఈ ధోరణి ప్రమాదకరం, ఎందుకంటే ప్రజలు మీడియాపై నమ్మకం కోల్పోతే సమాజం దారి తప్పే ప్రమాదం ఉంది. కాబట్టి మీడియా మళ్లీ తన అసలైన విలువల వైపు తిరగాలి. నిజం చెప్పడం జర్నలిజం ప్రాణం. ఆ నిజం ఎంత కఠినమైనదైనా, ఎంత ప్రమాదకరమైనదైనా దాన్ని వెలిబుచ్చడం జర్నలిస్టు ధర్మం. విలువలను కాపాడుకోవడం ఒక ఎంపిక కాదు; అది ప్రతి జర్నలిస్టు యొక్క బాధ్యత. విలువలు లేకపోతే జర్నలిజం ఒక వృత్తిగా మాత్రమే మిగిలిపోతుంది, కానీ విలువలతో నడిస్తే అది ఒక శక్తివంతమైన ఉద్యమంగా మారుతుంది.

ఈరోజు జర్నలిజం ఒక కీలక మలుపు వద్ద నిలిచిపోయింది.ఒక వైపు వ్యాపార ప్రయోజనాలు, మరో వైపు నైతిక విలువలు. ఏ దారిని ఎంచుకోవాలో జర్నలిస్టులే నిర్ణయించాలి; వారి నిర్ణయమే రేపటి సమాజానికి దారితీస్తుంది. అందుకే ఇప్పుడు అవసరం ఒక్కటే---అక్షరాలకు ఒక ఆశయం ఉండాలి, ఉద్యమాలకు లక్ష్యం చూపాలి. ఈ క్రమంలో జర్నలిస్టులు వారి చేతిలో కలాన్ని అంకుశంగా మార్చాలి, నిజాన్ని ధర్మం వైపు నిలబెట్టాలి. అప్పుడు మాత్రమే జర్నలిజం బ్రతుకుతుంది, జర్నలిస్టులు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారు.

**Epuri Raja Ratnam,**
**MA,mjmc(Ph.D)**
**9390062078**

# బుక్ ఫెయిర్ వ్యవస్థాపకులు గోపాలరావుగారి మృతి.

**--సంతాపం ప్రకటించిన బుక్ ఫెయిర్ అధ్యక్షుడు కవియాకూబ్ కవియాకూబ్, కార్యదర్శి ఆర్.వాసు మరియు బుక్ ఫెయిర్ కార్యనిర్వాహక వర్గం.**



**హైదరాబాద్ :** హైదరాబాద్ బుక్ ఫెయిర్ వ్యవస్థాపకులు ఎస్.గోపాలరావు గురువారంనాడు కొండాపూర్‌లోని తన కుమారుడి నివాసంలో మృతి చెందారు. 90 సంవత్సరాలు వయస్సు ఉన్న గోపాలరావు ఏప్రిల్ 23 గురువారం నాడు కొండాపూర్‌లోని తన కుమారుడి ఇంట్లో అనారోగ్య కారణాలతో అకాలమృతి చెందారు.వారి భౌతిక దేహాన్ని ఏప్రిల్ 26 ఆదివారం నాడు ఆర్‌టిసి క్రాస్ రోడ్స్‌లోని తన గృహంలో మిత్రుల సందర్శనార్థం ఉంచి, అంత్యక్రియలు నిర్వహించనున్నారు. సోము గోపాలరావు 1986లో హైదరాబాద్ బుక్ ఫెయిర్ సొసైటీ వ్యవస్థాపకుల్లో ఒకరు. తొలి పుస్తక ప్రదర్శనకు సమన్వయకర్తగా వ్యవహరించారు. సైంటిఫిక్ సర్వీసెస్ అనే సంస్థ ద్వారా వారు పుస్తక రంగానికి సేవలు అందించారు. అనేక పుస్తక ప్రదర్శనల నిర్వహణలో వారి పాత్ర వున్నది.
హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు డా.కవియాకూబ్, బుక్ ఫెయిర్ కార్యదర్శి ఆర్.వాసు సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేసారు.

# శాసనసభ్యుల,అమాత్యుల వేతనాల్లో కోతలు తాత్కాలికంగా చేసి ఉద్యోగులను ఉద్ధరిస్తామని పాలకులు ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదమే ఔతుంది కానీ ఉదారత్వం ఎలా ఔతుంది.

**హైదరాబాద్ :** సదర్ వ్యక్తులకు వేతనాలు,ఉచితాలు రాయితీలు ఇవ్వాలని యే రాజ్యాంగం లో రాసి ఉందో చెప్పాలి.రాజకీయ పార్టీలు ప్రజలకు ఉచితంగా సేవచేస్తామని చెప్పి తీరా అధికారం చేపట్టిన తర్వాత ఉచిత వసతి,రవాణా జీతభత్యాలు తమకు ఇష్టం వచ్చిన రీతిలో పెంచుకొని తీసుకోవడం ద్వారా వారు నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చినట్టే గదావారి వల్లనే దేశ రాష్ట్ర ఖజానాకు చిల్లులు పడి పెను ఆర్థికభారం రాష్ట్ర ప్రజలపై పడడం తద్వారా పాలనలో భాగమైన ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు ఇవ్వని పరిస్థితి దాపురించింది నిజం కాదామానవతతో సేవలు అందించాల్సిన పాలకవర్గ ప్రజాప్రతినిధులు అవినీతి అక్రమార్జనకు,బంధుప్రీతి కీ పాల్పడుతూ పన్నుల పేరుతో ప్రజల్ని పీడించటం ధర్మమా ?అంతే గాకుండా తామే వ్యాపారాలు చేస్తూ ప్రజావసరాల వస్తువుల ధరలను అమాంతం పెంచి సామాన్యుని నడ్డివిరుస్తున్నది నిజం కాదా అభివృద్ధి పేరుతో లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేస్తూ ప్రజల నెత్తి పై రుద్దడం ఏ నైతికకు నిదర్శనం.ఉద్యోగులను తమ ఆదాయం గురించి లెక్కలు అడిగే ప్రభుత్వం కు పన్నులు కట్టే ప్రజలకూ,ఉద్యోగులకు,పెన్షనర్లకు జవాబుదారీ గా ఉండాల్సిన బాధ్యత లేదా వారు కట్టిన డబ్బులకు లెక్క చూపించాల్సిన బాధ్యత సదర్ పాలకులకు ప్రభుత్వాలకు ఉండదా...

# BJPలో చేరిన రాఘవ్ చడ్డా



ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చడ్డా భాజపాలో చేరారు. ఇటీవలే ఆయన్ను పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవి నుంచి ఆప్ తొలగించిన విషయం తెలిసిందే. చడ్డాతో పాటు మరో ఇద్దరు ఆప్ ఎంపీలు సందీప్ పాఠక్, అశోక్ మిత్తల్ కూడా భాజపాలో చేరారు. రాజ్యసభలో తమ పార్టీని భాజపాలో విలీనం చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు కట్టుబడి ఉన్న -- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.



**ఎల్.బి.నగర్,కొత్తపేట,ఏప్రిల్ 24,తేహేల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్**

కొత్తపేట డివిజన్‌లోని రాధా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంటెలెక్చువల్ డిసెబిలిటీ సెంటర్ వద్ద రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ. ఈ కార్యక్రమం ద్వారా మానసిక వికలాంగులైన విద్యార్థులు మరియు లబ్ధిదారులకు సౌకర్యవంతమైన రవాణా కల్పించేందుకు పాత వాహనాలను ఆధునిక మోటార్ సదుపాయాలతో మార్చి అందజేశారు.ఈ పథకం ద్వారా వారి రోజువారీ జీవితం మరింత సులభతరం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని పలు కార్యక్రమాలు అమలు చేయాలనీ,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సదుపాయాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,సంస్థ సభ్యులు,తల్లిదండ్రులు అధికారులు పాల్గొన్నారు.

## చలో విజయవాడ రిలే నిరహార దీక్షలు విజయవంత చేయాలి: ప్యాప్టో కర్నూలు.

**కర్నూలు తెహెల్కా న్యూస్ :** కర్నూలుజిల్లా కేంద్రం లోని డీఈఓ ఆఫీస్ ప్రాంగణంలో ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) చైర్మన్ ఎం మధుసూదన రెడ్డి ఆధ్వర్యంలో కర్నూలు డివిజన్ సభ్య సంఘ నాయకుల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు ఉద్యమ కరపత్రాలను అందజేయడంతో పాటు, మూడంచల ఉద్యమ కార్యాచరణలో భాగంగా మూడోదశ కార్యక్రమం చలో విజయవాడ ధర్నా చౌక్ నందు ఏప్రిల్ 25, 26 మరియు 27 తారీకులలో నిర్వహించ తలపెట్టిన రిలే నిరాహార దీక్షకు మన కర్నూలు జిల్లా కేటాయింపు జరిగిన 26 వ తేదీ కర్నూలు జిల్లా నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కర్నూలు ఫ్యాప్టో చైర్మన్ యం . మధుసూదన రెడ్డి పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశానికి ఫ్యాప్టో సభ్య సంఘం నాయకులు యుటిఎఫ్ నుండి బి నవీన్ పాటిల్, రవికుమార్, ఏపీటీఎఫ్ 1938 నుండి ఎస్ ఇస్మాయిల్, మరియానందం, నరేంద్రనాథ్, ఏపీటీఎఫ్ 257 నుండి యోగేశ్వరుడు, జయరాముడు, డిటిఎఫ్ నుండి సుబ్బరాయుడు, ఆప్టా నుండి ఎం. నాగార్జున, మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం అయినది.




## నువ్వుల బండ అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ వేడుకలు.



**ఎల్బీనగర్,నాగోల్,ఏప్రిల్ 24,తేహేల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.**

నువ్వుల బండ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్ ఉష బట్టు ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే.సెలబ్రేషన్స్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈ సంవత్సరం మొత్తము పిల్లలతో చేయించిన ప్రీస్కూల్ యాక్టివిటీస్,ఆటలు, పాటలు, కథలు, నాటకీకరణ సృజనాత్మక కార్యక్రమాలు. పిల్లలతో చేయించి,తల్లులకు అంగన్వాడీ కేంద్రం ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగింది. పిల్లల యొక్క అభివృద్ధి ల గురించి తల్లులకు వివరించడం జరిగింది. శారీరక మానసిక భావోద్వేగా అభివృద్ధి ల గురించి తెలియజేయడం జరిగింది.. అంగన్వాడీ కేంద్రంలో ప్రతి నెల నెల చేయించే కార్యక్రమాల గురించి అంగన్వాడీ టీచర్ ఉష బట్టు, తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు ప్రీస్కూల్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సంవత్సరం మొత్తంలో పిల్లలు చేసినటువంటి కార్యక్రమాలు వారు వేసిన పెయింటింగ్స్.. రాసిన బుక్స్ అన్ని ప్రదర్శించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా స్వరూప. మరియు పిల్లలు..పిల్లల యొక్క తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## ఈనెల 28 నుండి కాంగ్రెస్ సేవాదళ్ శిక్షణ తరగతులు రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ ను ఆహ్వానించిన పిట్టల బాలరాజ్.

**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**

కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఈ నెల 28 నుండి 2 తారీకు వరకు సేవాదళ్ ట్రైనింగ్ క్యాంప్ ఎగ్జిబి షన్ గ్రౌండ్ గాంధీభవన్ లో నిర్వ హించే శిక్షణ తరగతులకు రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేం దర్ నాయకత్వంలో రాష్ట్ర కాంగ్రె స్ ప్రచార కమిటీ చైర్మన్ ఎక్స్ ఎం పి మధు యాష్ కి రాష్ట్ర సేవ దళ్ కార్యదర్శిపిట్టల బాలరాజ్ ఆహ్వా నించారు.అలాగే రాష్ట్ర కార్పొరేష న్ చైర్మన్ వెన్నెల,ఇన్విటేషన్ ఇవ్వ డం జరిగింది. ఈ సందర్భంగా పిట్టల బాలరాజు మాట్లాడుతూ... రాష్ట్ర సేవాదళ్ ఆధ్వర్యంలో ట్రై నింగ్ క్యాంప్ ఐదు రోజులు ఎగ్జిబి షన్ గ్రౌండ్స్ లో 28.ఈ కార్యక్రమా నికి ఆల్ ఇండియా సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ లాల్జీ దేశాయ్ రాష్ట్ర ఇ న్చార్జ్ మీనాక్షి నటరాజ్యం రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు యనమల రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు బొ మ్మ మహేష్ కుమార్ గౌడ్ డిప్యూ టీ సీఎం బట్టి విక్రమార్క తదితరు లు హాజరు కానున్నారని తెలి పారు. ఈ కార్యక్రమంలో రాబోయే ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొర కు క్రమశిక్షణగా పార్టీ జెండా ఆవి ష్కరణ మరియ కాంగ్రెస్ పార్టీ బూ తు స్థాయి,మండల స్థాయి,పట్ట ణ స్థాయి బలోపేతం కొరకు ఈ ట్రైనింగ్ క్యాంపులో శిక్షణ పొంది ప్రతి నియోజకవర్గంలో పార్టీ కొర కు శిక్షణ కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రజల్లోకి తీసు కెళ్లడం సీఎం రేవంత్ రెడ్డి నాయ కత్వంలో పిసిసి అధ్యక్షులు వారి ఆదేశాలతో 200 యూనిట్లు కరెం ట్ బిల్లు,ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు,రైతు బంధు,రైతు రు ణమాఫీ గడపగడపకు తీసుక పో న్నునమని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు రేషన్ కార్డు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం



## జనగామ జిల్లా ఇన్చార్జిగా పర్వత సతీష్ కుమార్ పటేల్



**కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 24.**

తెలంగాణ మున్నూరు కాపు రాష్ట్ర కార్యాలయం నందు మున్నూరు కాపు సంఘం బలోపేతాని కోసం జనగామ జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకుంటున పర్వత సతీష్ కుమార్ పటేల్ నియామక పత్రాన్ని రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షులు పుట్టశీ పురుషోత్తమశీ రావు ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య పటేల్ కోశాధికారి కంచ సత్యనారాయణ పటేల్ వారి చేతుల మీదుగా నిలవక పత్రాన్ని తీసుకుంటూ జనగామ జిల్లాలో ఉన్నటువంటి మున్నూరు కాపులను ఒక తాటిపై తీసుకువచ్చి నూతన మెంబర్షిప్ మరియు సంఖ్యాపరంగా జనగామ జిల్లాలో ఉన్నటువంటి జిల్లాలోఅందరనీ సంఘటితం పరిచేందుకు జిల్లా అధ్యక్షులు సారంగపాణి పటేల్ కడారు రమేష్ పటేల్ గారు పాల్గొనడం జరిగింది రాష్ట్రంలో జిల్లాలో మున్నూరు కాపుల జనాభా సంఖ్యను తగ్గించి చూపిస్తున్నారు మెంబర్షిప్ ద్వారా ప్రభుత్వానికి డైరెక్టర్కు ప్రతి ఊరు తిరిగి మండలం జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఆధార్ కార్డులతో సహా ప్రభుత్వానికి అందజేయడం కోసం నిర్ణయం తీసుకుంటున్నాను పర్వత సతీష్ కుమార్ పటేల్ తెలిపారు

## ఎస్.ఎల్.బి.సి సొరంగ మార్గం తవ్వకాలలో భద్రతా ఏర్పాట్లపై ఎన్.జి.ఆర్.ఐ సమగ్ర సర్వే నివేదిక.

**- డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయం నుండి**
**- సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి అందజేత**




**హైదరాబాద్ :**శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ మార్గం తవ్వకాలలో అనుకరించాల్సిన భద్రతా ఏర్పాట్లపై నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సమగ్రంగా రూపొందించిన నివేదికను శుక్రవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎన్.జి.ఆర్.ఐ ప్రధాన శాస్త్ర వేత్త సత్యనారాయణ అందించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్.జి.ఆర్.ఐ సంస్థను అభినందించడంతో పాటు ఎస్.ఎల్.బి.సి పునరుద్ధరణ పనుల పురోగతితో పాటు కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో బాగమైన మెడిగడ్డ, అన్నారం,సుందిళ్ల బ్యారేజ్ ల పునరుద్ధరణకు గాను ఎన్.జి.ఆర్.ఐ ఆధ్వర్యంలో భూపరిశోధన( సాయిలు టెస్ట్) భాగస్వామ్యం కావాలన్నారు.శుక్రవారం రోజు డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో ఈ మేరకు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఇ ఎన్ సి రమేష్ బాబు సొరంగ మార్గం తవ్వకాల నిపుణుడు పరిక్షిత్ మెహ్రా,ఎన్.జి.ఆర్.ఐ శాస్త్రవేత్త సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్.జి.ఆర్.ఐ రూపొందించిన నివేదిక పై అయన మాట్లాడుతూ ఎస్.ఎల్.బి.సి సొరంగ మార్గం తవ్వకాల సమయంలో జరిగిన దురదృష్టకర సంఘటన పునరావృతం కాకుండా ఉండేందుకే తవ్వకాల సమయంలో అనుసరించాల్సిన భద్రతా ప్రమాణాలపై ఎన్.జి.ఆర్.ఐ తో సమగ్రంగా సర్వే నిర్వహినట్లు ఆయన తెలిపారు.తవ్వకాల సమయంలో ముందస్తుగా ప్రమాదవకాశాలను గుర్తించేందుకు వీలుగా ఈ సంస్థ సీస్మిక్ ఇమేజింగ్,ఎలక్ట్రికల్ రెసిస్టివిటి టొమోగ్రఫీ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించినట్లు ఆయన వివరించారు.సొరంగ మార్గం తవ్వకాలలో కార్మికుల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం మొదట ప్రాధాన్యతాంశంగా పెట్టుకుందన్నారు. అందుకు తగినట్లు గానే ఎన్.జి.ఆర్.ఐ శాస్త్రవేత్తల మార్గదర్శనానికి అనుగుణంగానే సొరంగ మార్గం తవ్వకాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.ఎన్.జి.ఆర్.ఐ రూపొందించిన నివేదిక లో స్ట్రెస్ జోన్ లు,నీటి ఊరట లతో పాటు సొరంగమార్గం పై భాగం తదితర అంశాల పై ఎన్.జి.ఆర్.ఐ శాస్త్రవేత్తలు సమగ్రంగా అధ్యయనం జరిపారని ఆయన తెలిపారు.ఎస్.ఎల్.బి.సి పనుల పునరుద్ధరణ పనుల పై ఆయన మాట్లాడుతూ వేగవంతంగా కొనసాగుతున్నాయాన్నారు.
ఎలక్ట్రిక్ లోడర్లు,భారీ డంపర్ల తోడ్పాటుతో ఇప్పటి వరకు 151.50 మీటర్ల తవ్వకం పూర్తి అయిందన్నారు.
దేశీయ,అంతర్జాతీయంగా సంస్థల నుండి ఆధునిక పరిజ్ఞానంతో కూడిన యంత్రాంగాన్ని సమీకరించి రెండు వైపులా నెలకు 200 మీటర్ల వరకు తవ్వకాలు చేయాలన్నది ప్రభుత్వ సంకల్పమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# చిన్నారులకే బోర్డు పరీక్షలు... లోటస్ ల్యాప్‌కు అంతర్జాతీయ గుర్తింపు

**- జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం --**
**సుమారు 400 మంది విద్యార్థుల ప్రతిభ**







**హైదరాబాద్, ఏప్రిల్ 24:** విద్యా రంగంలో వినూత్న విధానాలతో ముందుకు సాగుతున్న లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ (దిల్‌సుఖ్‌నగర్, బోడుప్పల్, బడంగ్‌పేట్) మరో విశిష్ట ఘనతను సాధించాయి. 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన మార్చి--ఏప్రిల్ నెలల్లో నిర్వహించిన ప్రత్యేక రాజ నమూనా పబ్లిక్ పరీక్షల్లో గ్రేడ్ 4 నుంచి 9 వరకు సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరచడంతో పాఠశాలకు ప్రతిష్టాత్మకమైన "జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్" గుర్తింపు లభించింది.
ఈ పరీక్షల్లో చిన్న తరగతుల విద్యార్థులు కూడా పాల్గొనడం విశేషం. గ్రేడ్ 1కు చెందిన మాస్టర్ ఈ. నిక్షిత్, మాస్టర్ దీక్షిత్ నందన్, టి. రుత్వి, గ్రేడ్ 2కు చెందిన బేబీ టి. ఆద్య, మాస్టర్ ఎం. వైదిక్ వంటి చిన్నారులు రాజ స్థాయి పరీక్షలు రాసి అందరి దృష్టిని ఆకర్షించారు. నాలుగు భాషల్లో పరీక్షలువిద్యార్థుల్లో చిన్న వయసులోనే పోటీ ధోరణి, ఆలోచనా శక్తి, విశ్లేషణా సామర్థ్యాలు పెంపొందించాలనే లక్ష్యంతో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని రూపొందించింది. నాలుగో తరగతి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, సోషల్ స్టడీస్ వంటి నాలుగు ముఖ్య విషయాల్లో రాజ బోర్డు నమూనాలో పరీక్షలు నిర్వహించారు. ఈ విధానం ద్వారా పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించడమే కాకుండా, ఉన్నత స్థాయి పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. వండర్ బుక్ నుంచి జీనియస్ బుక్ వరకుగత ఏడాది (ఏప్రిల్ 2025)లో లోటస్ ల్యాప్ విద్యార్థులు రాజ ఇంగ్లీష్, సోషల్ స్టడీస్ మరియు ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఇంగ్లీష్ స్థాయి పరీక్షలు రాసి "వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్"లో స్థానం సంపాదించారు. ఆ అనుభవాన్ని మరింత విస్తరించి, ఈసారి నాలుగు భాషా విషయాలను చేర్చడంతో "జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్" గుర్తింపు పొందడం విశేషంగా నిలిచింది. తల్లిదండ్రులే ఇన్విజిలేటర్లుఈ కార్యక్రమంలో మరో ప్రత్యేకతగా పరీక్షల నిర్వహణలో తల్లిదండ్రులను ఇన్విజిలేటర్లుగా భాగస్వామ్యం చేయడం గమనార్హం. దీని ద్వారా పారదర్శకత పెరగడమే కాకుండా, విద్యా ప్రక్రియలో తల్లిదండ్రుల పాత్ర మరింత బలపడిందని నిర్వాహకులు తెలిపారు. విద్యా రంగంలో ఇ వినూత్న ప్రయోగంగా భావిస్తున్నారు. చైర్మన్ వ్యాఖ్యలులోటస్ ల్యాప్ గ్రూప్ చైర్మన్ డా. కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం మా విద్యాసంస్థలు వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతున్నాయి. విద్యార్థుల్లో నైపుణ్యాలు, భాషా సామర్థ్యాలు పెంపొందించి వారిని స్వయం సమర్థులుగా తీర్చిదిద్దడం మా లక్ష్యం. దేశవ్యాప్తంగా పఠన సామర్థ్యం తగ్గుతున్న ఈ సమయంలో, చిన్న వయసులోనే బోర్డు పరీక్షలు రాయించే విధంగా 'న్యూ ఎరా ఎడ్యుకేషన్ సిస్టమ్'ను అమలు చేస్తున్నాం" అని తెలిపారు. డైరెక్టర్ అభిప్రాయంపాఠశాల డైరెక్టర్ కొమటిరెడ్డి అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ, "తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు --- ఈ ముగ్గురు సమన్వయంతో ముందుకు సాగితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. ఆధునిక అవసరాలకు అనుగుణంగా అందరూ తమను తాము అప్డేట్ చేసుకోవాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. పాల్గొన్నవారుఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ మాధవి సంగి (దిల్‌సుఖ్‌నగర్), గంగాధరన్ (బోడుప్పల్), శృతిలయ రెడ్డి (బడంగ్‌పేట్), అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ స్వర్ణలత, స్వాతి రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. సమిష్టి కృషికి ఫలితంఈ విజయాన్ని విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల నమ్మకం, పాఠశాల దూరదృష్టి కలిసికట్టుగా సాధించారని యాజమాన్యం పేర్కొంది. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నైపుణ్యాలు పెంపొందించడంలో ఈ కార్యక్రమాలు భవిష్యత్ విద్యా విధానాలకు ఆదర్శంగా నిలుస్తాయని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. చిన్న వయసులోనే బోర్డు పరీక్షల అనుభవం కల్పిస్తూ, విద్యార్థుల్లో ధైర్యం, సామర్థ్యం పెంపొందించడంలో లోటస్ ల్యాప్ పాఠశాలలు తీసుకుంటున్న చర్యలు విద్యా రంగంలో కొత్త దిశను సూచిస్తున్నాయి.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 24**
వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని మెడికల్ సొసైటీ కాలనీ లో రూ.47.60 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయ యుజీడి నిర్మాణం ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, మాజీ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, మాధవరం రామారావు తో, కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీ పెద్దలతో నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకుల నాయినేని చంద్రకాంత్ రావు

# మైనర్లు వాహనాలు నడిపితే పెద్దలపై చర్యలు



**మంత్రాలయం తెహెల్కా న్యూస్ : -** మైనర్లకు వాహనాలు ఇచ్చి నడిపితే పెద్దలపై చర్యలు తీసుకుంటామని మంత్రాలయం సిఐ దస్తగిరి బాబు హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ప్రజలకు మాధవరం ఎస్సై విజయ కుమార్ అధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండాకాలం లో చిన్న పిల్లలు ఈతకు వెళ్లకుండా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. మైనర్ లకు వాహనాలు ఇవ్వకూడదని అలా ఇచ్చి మైనర్ లు ప్రమాదాలు చేస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇంట్లో విలువైన వస్తువులు బంగారం, వెండి, నగదు బ్యాంక్ లో పెట్టుకోవాలని సూచించారు. తాగి వాహనాలు నడపరాదని అలా చేస్తే రిమాండుకు తరలించడం జరుగుతుందని తెలిపారు. పిడుగులు పడే సమయంలో చెట్ల కింద వుండరాదని సూచించారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం



**హైదరాబాద్, ఏప్రిల్ 24:** టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు మండిపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ' ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోకుండా తీవ్ర అన్యాయం చేస్తుంది. ఆర్టీసీ సమ్మె సమస్యను పరిష్కరించాల్సింది పోయి కమిటీల పేరుతో కాలయాపన చేయడం ద్వారా ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసింది. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన పోరుబాట చివరకు సమ్మెకు దారితీసి.. తద్వారా రాష్ట్రంలో పరిస్థితిని ఆందోళనకరంగా మార్చింది. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ముగ్గురు ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడడం ఎంతో కలచివేసింది. ముఖ్యంగా ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ఆత్మహత్యాయత్నం చేసిన వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తోజిపేటకు చెందిన డ్రైవర్ కోల శంకర్ గౌడ్ చికిత్స పొందుతూ మరణించడం అత్యంత బాధాకరం. కాంగ్రెస్ సర్కారు ఆర్టీసీ కార్మికుల డిమాండ్లతోపాటు వారి సమస్యలు పరిష్కరించక పోవడం వల్లే ఈ దారుణ పరిస్థితి ఎదురైంది. శంకర్ గౌడ్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆయన కుటుంబానికి తగిన పరిహారం చెల్లించాలి. ఆర్టీసీ కార్మికులు ముందుగానే నోటీసులు ఇచ్చినా ప్రభుత్వం మాత్రం పట్టించుకోక పోవడం అత్యంత దురదృష్టకరం. బాధ్యతారా హిత్యానికి నిదర్శనం. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కూడా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలంటూ కార్మికులు సమ్మెకు దిగినప్పుడు, భారతీయ జనతా పార్టీ కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేసింది. అదే విధంగా, 2017 నుంచి ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ బకాం ఖలు చెల్లించకపోవడం, రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వకపోవడం కూడా ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నా యి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇలాంటి చర్యలు ఇప్పటికే అమలు చేసిన విషయం తెలిసిందే. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలి. కార్మికుల ఆత్మహత్యలకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి. ఆర్టీసీ కార్మికులకు బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోంది. వారి హక్కుల కోసం మేము పోరాటం కొనసాగిస్తున్నాం.. కొనసాగిస్తూనే ఉంటాం. ఆర్టీసీ కార్మికుల పక్షాన బీజేపీ ఎల్లప్పుడూ నిలుస్తుంది. తెలంగా ణ సమాజం మొత్తం కూడా ఈ పోరాటంలో కార్మికుల పక్షానే నిలుస్తోంది. అయితే, ఈ సందర్భంగా నేను ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నాను.. ఎవరూ కూడా ఆత్మహత్యలకు పా ల్పడవద్దు. మీ సమస్యల పరిష్కారం కోసం బీజ ేపీ పోరాటం కొనసాగుతుందని'పార్టీ తెలంగాణ చీఫ్ ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు.

# సెక్రటేరియెట్‌కు ఆర్టీసీ జేఏసీ నేతలు - ఉద్యోగ సంఘాలతో సీనియర్ ఐఏఎస్ కమిటీ సభ్యుల భేటీ



**హైదరాబాద్:** తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో పలు ఉద్రిక్త పరిస్థితులు తలెత్తిన సందర్భంలో జేఏసీ నాయకులను ప్రభుత్వం చర్చలకు పిలిచిన సంగతి తెలిసిందే. దీంతో ఆర్టీసీ జేఏసీ నాయకులు హైదరాబాద్‌లోని సెక్రటేరియెట్‌కు వెళ్లారు. సచివాలయంలో ఆర్టీసీ ఉద్యోగ సంఘాలతో సీనియర్ ఐఏఎస్ కమిటీ సభ్యులు భేటీ అయ్యారు. శంకర్ గౌడ్ మృతి, ప్రభుత్వం చర్చలకు పిలుపు నేపథ్యంలో అంతకుముందు ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఆర్టీసీ జేఏసీ నాయకులు అత్యవసరంగా సమావేశం నిర్వహించారు. ఈ భేటీ అనంతరం ప్రభుత్వంతో తమ సమస్యల పరిష్కారంపై చర్చించడానికి సచివాలయానికి వెళ్లారు. ఆర్టీసీ ఉద్యోగ సంఘాలతో సీనియర్? ఐఏఎస్ కమిటీ సమావేశం అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నంతో ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు తమ సమస్యల పరిష్కారాల కోసం చర్చించనున్నారు. ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపేందుకు ప్రభుత్వం భట్టి విక్రమార్క, ఉత్తమ్, శ్రీధర్‌బాబు, పొన్నం, జూపల్లితో సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. అంతకుముందు ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వంతో చర్చలకు సచివాలయానికి వెళుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, ప్రభుత్వ వాగ్దానాలు నెరవేర్చాలని కోరుతున్నామన్నారు. ప్రధాన సమస్యలపై చర్చలకు వెళ్తున్నాం. ఆర్టీసీ కార్మికుల 32 డిమాండ్లలో 27 పూర్తి చేసినట్లు చెబుతున్నారు. ప్రభుత్వ కమిటీపై నమ్మకంతోనే చర్చలకు వెళ్తున్నాం. కార్మికుల సంక్షేమం దృష్ట్యా వాగ్దానాలు నెరవేర్చాలని కోరుతున్నాం. శంకర్ గౌడ్ మృతి వంటి ఘటనలు మళ్లీ జరగవద్దని జేఏసీ నిర్ణయం తీసుకుంది. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఐఏఎస్ కమిటీతో చర్చలు ఉంటాయి. కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు. జేఏసీ అండగా ఉంటుంది. సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం నెరవేర్చే డిమాండ్లపై అగ్రిమెంట్ రాసుకుని రావాలి - జేఏసీ నేతలుసమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉన్నాం : మరోవైపు ఆర్టీసీ కార్మికులు అధైర్యపడవద్దని, కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్చలు జరుపుతోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటన విడుదల చేశారు. కార్మికులు ప్రజాస్వామ్య పద్ధతి లో నిరసనలు తెలుపుకోవాలని, ఆవేశంలో ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేస్తునా ్నమన్నారు. రాజకీయ పార్టీలు నిరసనలకు మద్దతు ఇవ్వడం వల్ల అభ్యంతరం లేదని, అయితే కార్మికులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరికాదని హితవు పలికారు. రాజకీయ పార్టీల రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లే శంకర్? గౌడ్? లాంటి ఘటనలు జరుగుతున్నాయన్న పొన్నం, నేతలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# శంకర్ గౌడ్ అంత్యక్రియలు - ముత్తోజిపేటలో తీవ్ర ఉద్రిక్తత



**వరంగల్ జిల్లా :** తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడిన ఆర్టీసీ డ్రైవర్ కోల శంకర్ గౌడ్ (55) మృతదేహాన్ని తన అల్లుడి స్వగ్రామానికి తీసుకెళ్లారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తోజిపేటకు ప్రత్యేక అంబులెన్స్‌లో పోలీసులు తరలించారు. ఇవాళ మధ్యాహ్నం అంత్యక్రియలు జరపనున్నట్లు శంకర్‌గౌడ్ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో ముత్తోజిపేట గ్రామంలో పోలీసులు భారీగా మోహరించారు. మృతదేహం తరలించే యత్నం : ఇదిలా ఉండగా ముత్తోజిపేట గ్రామంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. డ్రైవర్ శంకర్ గౌడ్ మృతదేహాన్ని నర్సంపేట డిపోనకు తరలించి నివాళులు అర్పించేందుకు కార్మికు లు, కుటుంబసభ్యులు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, కార్మికులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని నర్సంపేట పీఎస్‌కు తరలిస్తుండగా పోలీసుల వాహనాలను బీఆర్ఎస్ కార్యకర్తలు, కార్మికులు అడ్డుకున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును హనుమకొండలోని ఆయన నివాసంలో గృహ నిర్బంధం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి : నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ బలవన్మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం, మనోబలం కలగాలని ప్రార్థించారు.

# నాదెండ్ల మనోహర్‌ను పరామర్శించిన కేటీఆర్



**హైదరాబాద్ :** ఇటీవల మరణించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు చిత్రపటానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. హైదరాబాద్‌లోని నాదెండ్ల నివాసానికి వెళ్లి ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ ) ను, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చురు. ఈ సందర్భంగా తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీ రాజు శంభీపూర్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు నాదెండ్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన వారిలో ఉన్నారు. నాదెండ్ల మనోహర్ గారిని మరియు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# రిటైర్డ్ ఉద్యోగుల కోసం మంత్రులు, ఎమ్మెల్యేల త్యాగం.. బకాయిల చెల్లింపు కోసం జీతాల్లో 50 శాతం కోత




**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల పట్ల మానవీయ దృక్పథంతో కీలక నిర్ణయం తీసుకుంది. గత పదేళ్లుగా పేరుకుపోయిన రూ.6,200 కోట్ల రిటైర్మెంట్ బకాయిలను రాబోయే 100 రోజుల్లో చెల్లించాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించింది. 2014 తర్వాత కాలంలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ పెండింగ్‌లో పడటంతో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కొంత ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ.. విశ్రాంత ఉద్యోగుల ఆవేదనను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసు కుంది. మంత్రులు, ఎమ్మెల్యేలకు ఇచ్చే జీతాల్లో 50 శాతం నిలుపుదల చేసి ఆ నిధులను రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల సర్దుబాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలన్న ప్రతిపాదనపై మంత్రులంతా ఉదారంగా ముందుకొచ్చి తమ ఆమోదం తెలియజేశారు. బకాయిల చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేసేందుకు, నిధుల సమీకరణకు గానూ ప్రభుత్వం తక్షణమే రెవెన్యూ రిసోర్సెస్ మొబిలైజేషన్ కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో సభ్యులుగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు ఉన్నారు. ఈ కమిటీ శుక్రవారం నుంచే తన పనిని ప్రారంభించనుంది. ఉద్యోగ, ఉపాధ్యాయ, విశ్రాంత ఉద్యోగుల సంఘాలతో చర్చించి పక్కా ప్రణాళికను సిద్ధం చేయనుంది. ఇక గురువారం నాటి కేబినెట్ భేటీ అనంతరం.. లేదని నేడు ఉన్న రూ.6,200 కోట్ల భారాన్ని బాధ్యతగా తాము స్వీకరిస ్తున్నామని పేర్కొన్నారు. పదవీ విరమణ వయోపరిమితి పెంచడంతోపాటు.. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన ప్రయో జనాలు ఇవ్వకపోవడంతో.. రిటైర్డ్ ఉద్యోగులు, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బంది పడుతున్నా యన్నారు. రాష్ట్ర మంత్రివర్గం ఈ సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందని అన్నారు.

# వారికి సమాధానం చెప్పాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదు



**అమరావతి, ఏప్రిల్ 24:** మాజీ సీఎం జగన్ రెడ్డిపై మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ్మ, అమరావతి, ఆంధ్ర పదేశ్ అంటే ఇష్టం లేని వారిని ప్రజలు పట్టిం చుకోవాల్సిన అవసరం లేదన్నారు. సమాధానం చెప్పాల్సిన అవసరమూ ప్రభుత్వానికి లేదని తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడ ుతూ.. జగన్ రాజకీయం చేయాలనుకుంటే.. ముందు ఇంటిని చక్కబెట్టుకోవాలని హితవు పలికారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై వైసీపీ నేతల కు అసూయ ఎక్కువై, కడుపుమంటతో మొసలి కన్నీరు వ్యాఖ్యానిం చారు. ఉత్తరాంధ్రను అభివృ ద్ధి చేసింది.. చేసేది తామే అని మంత్రి స్పష్టం చేశారు. ఒక్క అవకాశం ఇస్తే ఉత్తరాంధ్రను, విశాఖను కబ్జా చేసి, ఎవరూ బతకలేకుండా ఆస్తులు లాక్కున్నారని ఆరోపించారు. విశాఖ వాసుల మంచితనాన్ని దౌర్జన్యంగా దోచుకున్నా రని అన్నారు. రుషికొండను బోడికొండను చేయటంతో పాటు స్టీల్ ప్లాంట్‌ను మూసివేయి ంచారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారాలు, వ్యవహారాలను సర్వనాశనం చేసిన వారు ఇప్పుడు ఉత్తరాంధ్ర మంచి చెడుల గురించి మాట్లాడటానికి సిగ్గుపడాలన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక స్టీల్ ప్లాంట్‌ను తిరిగి ఓపెన్ చేయించామని మంత్రి సంధ్యారాణి అన్నారు. సీఎం చంద్రబాబు, లోకేశ్ కృషితో ప్రపంచ ప్రఖ్యాత గూగుల్ సంస్థ ఏపీకి వచ్చిందన్నారు. అర్సెల్లార్ మిట్టల్‌తో పాటు ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలు ఉత్తరాంధ్రకు క్యూ కడుతున్నాయని తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వందేళ్ల పండుగను కూటమి ప్రభుత్వం ఉందనే ధైర్యంతో సగర్వంగా జరుపుకుంటోందన్నారు. వైసీపీ హయాంలో పార్టీ మీటింగ్‌లు పెడతారని వీసీలు కూడా భయపడిపోయారని సంధ్యారాణి పేర్కొన్నారు.

# పదోన్నతి ఉత్తర్వులు ఇవ్వండి'-ఐఏఎస్ కు హైకోర్టు ఆదేశాలు

ఐఏఎస్ అధికారి అహ్మద్‌బాబుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మాకే అధికారం ఉంటే ఇప్పుడే ఆయన్ని సస్పెండ్ చేసేవాళ్లమని వ్యాఖ్యానించింది. ఉద్యోగుల జీవితాలతో ఆడు కుంటున్నారని మండిపడింది. తీవ్ర ఆరో పణలున్న నేపథ్యంలో ఐఏఎస్‌గా కొనసాగేం దుకు ఆయన అర్హుడా కాదా అనే విషయంపై విచారణ జరపాలని కేంద్రాన్ని కోరతామని పేర్కొంది. ఆధారాలుంటే సర్వీస్ నుంచి డిస్మిస్ చేయమని ఆదేశిస్తామని తేల్చిచెప్పింది. ఐఏఎస్ అధికారి, రాష్ట్ర పన్నుల ప్రధాన కమిషనర్ అహ్మ ద్‌బాబుపై హైకోర్టు నిప్పులు చెరిగింది. రాగద్వే షాలున్న ఇలాంటి వ్యక్తి ఐఏస్?గా కొనసా గడానికి వీల్లేదని ఘాటు వ్యాఖ్యలు చేసింది. పదోన్నతులు ఇవ్వకుండా ఉద్యోగుల జీవితాల తో ఆడుకుంటారా అని నిలదీసింది. గతేడాది ఆగస్టు, సెప్టెంబర్‌లో డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ– డీపీసీ సమావేశం నిర్వహిస్తే ప్యానల్ ఇయర్ ముగిసేవరకు ఫైల్‌ను తొక్కిపడతారా అని మండిపడింది. పన్ను వసూళ్లలో ఖజానాకు నష్టం చేశారనే ఆరోపణలూ ఆయనపై ఉన్నా యంది. ఐఏఎస్ అయితే ఏమైనా చేయొ చ్చని అనుకుంటున్నారా అని ప్రశ్నించిం ది. వాణిజ్య పన్నుల శాఖ ప్రైవేటు ఆస్తి కాదని అది రాష్ట్ర ప్రభుత్వంలో భాగమని కోర్టు పేర్కొంది. అధికారులు సంరక్షకులు మాత్రమే అనే




విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని స్పష్టం చేసింది. అహ్మద్‌బాబు సేవాభావంతో పనిచేయడం లేదని, ఒకటో తేదీన జీతం తీసుకుంటున్నారని గుర్తుచేసింది. చట్టమన్నా, కోర్టు ఉత్తర్వులన్నా ఆయనకు గౌరవం లేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. వాణిజ్య పన్నుల శాఖ ప్రైవేటు ఆస్తి కాదు: అహ్మద్‌బాబు ఇష్టారీతిగా వ్యవహరిస్తుం టే రాష్ట్ర ప్రభుత్వం, సీఎస్ ఏం చేస్తున్నారని, హైకోర్టు సూటిగా ప్రశ్నించింది. పిటిషనర్ ఈ ఏడాది జనవరి 12న ఇచ్చిన వినతిపై ఏం చర్యలు తీసుకున్నారో సీఎస్?ని అడిగి వివరాలు సమర్పించాలని ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్‌కు సూచిస్తూ విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. వాణిజ్య పన్నుల శాఖలో జరుగుతున్న ఇబ్బందులను సీఎస్. దృష్టికి తీసుకెళ్లాలని ఏజీకి సూచించింది. సీఎస్ అన్ని విషయాలనూ సరిచేయగల సామర్థ్యం కలవారని వ్యాఖ్యానిం చింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. అహ్మద్‌బాబుపై చర్యలు తీసుకునేలా కేంద్ర విజిలెన్స్ కమిషనర్‌ను ఆదేశించాలని కోరుతూ ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్‌కుమార్ హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా జరిగిన విచారణలో అహ్మద్‌బాబు తరఫున న్యాయవాది వీవీ. సతీష్ వాదనలు వినిపించారు. పిటిషనర్ వ్యాజ్యంలో చేసిన ఆరోపణకు సమాధానం ఇస్తూ కౌంటర్ సిద్ధం చేశామని, దాఖలు చేస్తామని తెలిపారు. డీసీపీ ప్యానల్ ఇయర్ ముగిసిందని, పదోన్నతులు ఇవ్వాలంటే తాజాగా డీపీసీ నిర్వహించాల్సి ఉందన్నారు. ఈ వ్యాఖ్యలపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎస్ ఏం చేస్తున్నారు?: గత ఫైల్‌ను తొక్కిపెట్టి తాజాగా డీపీసీ నిర్వహించాలంటారా అంటూ అహ్మద్‌బాబు తీరుపై మండిపడ్డారు. అర్హతలున్న వారికి పదోన్నతులు ఎందుకివ్వరని ప్రశ్నించా రు. ఐఏఎస్‌లకు పదోన్నతులు ఇవ్వకపోతే ఊరుకుంటారా అని నిలదీశారు. అహ్మద్‌బాబు పై పలు ఆరోపణలు వస్తున్నా అదే పోస్టులో ఎందుకు కొనసాగిస్తున్నారని సూటిగా ప్రశ్నిం చారు. ఆయన వల్ల ఆదాయం పోతున్నా రాష్ట్రానికి చీమకుట్టినట్లు లేదని వ్యాఖ్యానిం చారు. సీఎస్‌ను కోర్టుకు పిలిపిస్తేకానీ, పరిస్థితి మారేలా లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రభ త్వం తరఫున ఏజీ దమ్మాలపాటి వాదనలు వినిపిస్తూ అహ్మద్‌బాబుపై పిటిషనర్ కేంద్ర ప్రభుత్వానికి వినతి సమర్పించారని తెలిపారు. దానిపై చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తే అభ్యంతరం లేదన్నారు. అహ్మద్‌బాబు అక్రమాలపై సీఎస్?కే మొదట వినతిపత్రం ఇచ్చామని, ఆయన స్పందించకపోవడం వల్లే కేంద్రానికి పంపామని పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కేఎస్? మూర్తి తెలిపారు. అహ్మద్‌బాబు న్యాయవాది స్పందిస్తూ సూపరింటెండెంట్ స్థాయి పోస్టుల పదోన్నతిపై డీపీసీ నిర్వహించలేదన్నారు. అహ్మద్‌బాబు హయాంలో 356 మందికి పదోన్నతి కల్పించాలని తెలిపారు. అహ్మద్‌బాబుకు చిత్తశు ద్ధి ఉంటే పదోన్నతి ఇవ్వకుండా తొక్కిపట్టిన వారందరికీ ఈ రాత్రికే పదోన్నతి ఉత్తర్వులిచ్చి ఆ విషయాన్ని శుక్రవారం కోర్టుకు చెప్పాలని న్యాయమూర్తి ఆదేశించారు.

# 10 రోజుల్లో మళ్లీ అసెంబ్లీ సమావేశాలు: సీఎం చంద్రబాబు

**అమరావతి, ఏప్రిల్ 24:** చట్టసభల్లో మహిళ రిజర్వేషన్ బిల్లుపై ఇండియా కూటమి వైఖరిని ప్రజలకు ముఖ్యంగా మహిళలకు వివరించాలని ఎన్డీయే కూటమిలోని పార్టీల నేతలకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శు క్రవారం అమరావతిలో ఎన్డీయే నేతలు, ఆయా పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. అందు లో ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ పాల్గొన్నా రు. మహిళ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీతోపాటు ఇతర భాగస్వామ్య పక్షాల వైఖరిని ప్రజలకు వివరించాలని సీఎం చంద్రబాబును పీవీఎన్ మాధవ్ కోరారు. అందుకు సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. రాబోయే 10 రోజుల్లో ఏపీ అసెం బ్లీ సమావేశాలు నిర్వహిస్తామని సీఎం చంద్రబా బు ప్రకటించారు. ఈ సమావేశాల వేదికగా 'ఈ అంశం' పై చర్చిద్దామన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ మినహా అన్ని



పక్షాలు సమర్థించాయని ఆయన గుర్తు చేశారు. మహిళ రిజర్వేషన్ బిల్లును మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని వివరించారు. 2023లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై మోదీ ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఒక కమిటీని నియమించినట్లు సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, జనసేన పార్టీ నేత, మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ కమిటీలో ఉంటారని పేర్కొన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ.. ఇప్పటికే నిడదవోలులో నిరసన ర్యాలీ నిర్వహించిన విషయాన్నిపీవీఎన్ మాధవ్ ప్రస్తావించారు. ప్రతి ఎమ్మెల్యే.. తన అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రెస్ మీట్ పెట్టి ఈ అంశాన్ని వివరించాలని నేతలకు సూచించారు. అదే విధంగా త్వరలో ఆ అంశాన్నిప్రజలకు వివరించేందుకు మూడు ప్రాంతాలు.. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలో బహిరంగ సభలు ఏర్పాటు చేయాలని ఈ టెలి కాన్ఫరెన్స్‌లో కూటమి నేతలు నిర్ణయించారు.

# సింగపూర్‌లో శిక్షణ.. 'వీ ఫస్ట్' మోడల్‌పై ఏపీ మంత్రుల ఫోకస్

**సింగపూర్/ అమరావతి, ఏప్రిల్ 24:** సింగపూర్‌లో ఏపీ మంత్రుల బృందం శిక్షణ కార్యక్రమం నాలుగో రోజు కొనసాగుతోంది. సింగపూర్ ప్రభుత్వం ఆధునిక ప్రజాస్వామ్యం లో అవలంభిస్తున్న అభివృద్ధి, పారిశ్రామిక, సాంకేతిక, పర్యావరణ అనుకూల విధానాలను మంత్రులు అధ్యయనం చేస్తున్నారు. సింగపూర్‌లోని పరిస్థితులపై మంత్రులకు సింగపూర్ పీఎంవో, మాజీ మంత్రి మిస్టర్ లిమ్ స్వీ సే సమగ్రంగా వివరించారు. దేశ ప్రయోజనాలే కాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ సాగే సమష్టి ప్రయాణ (పరిణామం, ప్రజలు, ప్రభుత్వ– ప్రైవేట్ రంగాలు సమన్వయంతో పనిచేయడం, దీర్ఘకాలిక అభివృద్ధి, నిజాయితీ ద్వారా ప్రజల్లో విశ్వసనీయతను నిర్మించడపై చర్చించారు. అలాగే నియోజకవర్గ స్థాయిలో స్పందన, ఫిర్యాదుల



పరిష్కార వ్యవస్థలు, స్థానిక సమస్యలను త్వరగా గుర్తించి, పరిష్కరించే వ్యవస్థలను బలోపేతం చేయడం వంటి అంశాలపై కూడా చర్చలు జరిపారు. సింగపూర్ అవలంభిస్తున్న విధానాలు రాష్ట్రంలో అమలు చేసేందుకు సాధ్యాసాధ్యాలపై మంత్రులు అధ్యయనం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, బి.సి. జనార్దన్ రెడ్డి, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు.

# నర్సంపేటలో ఉద్రిక్తతలకు బండి సంజయ్ కారణం

**హైదరాబాద్, ఏప్రిల్ 24:** ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతి అత్యంత బాధాకరమని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. శు క్రవారం మీడియాతో మాట్లాడుతూ.. శంకర్ మృతిని కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీ యం చేస్తున్న తీరు హేయనీయం, సిగ్గుచేటు అం టూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ వైపు బీఆ ర్ఎస్ నాయకులు కార్మికులను రెచ్చగొడు తుంటే.. మరోవైపు బీజేపీ నాయకులు శవరా జకీయాలు చేస్తున్నారని విమర్శించారు. నర్స ంపేటలో ఉద్రిక్తతలకు కారణం బండి సంజయ్ అని వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ శవ రాజకీయాలు చేస్తున్నారని దయా కర్ మండిపడ్డారు. కేంద్ర మంత్రి అన్న విష యాన్ని మర్చిపోయి బండి సంజయ్ కార్మికు లను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారని ఆరోపి ంచారు. గతంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలా స్పందించిందో అంద రికీ తెలుసన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా శంకర్ గౌడ్ కుటుంబాన్ని కలిసి ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు. శంకర్



గౌడ్ కుటుంబం పట్ల ప్రభుత్వం సానుభూతితో ఉందన్నారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరుపుతోందని, చనిపోయిన ఆర్టీసీ కార్మికుడి కుటుంబానికి అండగా పరిష్కరి ంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే... బీజేపీ చిల్లర రాజకీయాలు చేస్తోందని ప్రభుత్వ విప్ మండిపడ్డారు. సీఎం, మంత్రివర్గం అంతా.. ఆర్టీసీ కార్మికులు తొందరపడవద్దని విజ్ఞప్తి చేశా రన్నారు. సమస్య పరిష్కారానికి తాము ప్రయ త్నిస్తుంటే.. బండి సంజయ్, బీఆర్ఎస్ నేతలు మాత్రం వెతుక్కుంటున్నారని విమర్శించారు.

# బీటెక్ విద్యార్థులను సైబర్ క్రైమ్‌లోకి ముఠాలు లాగుతున్నాయి

**విజయవాడ, ఏప్రిల్ 24 :** ఆంధ్రప్రదేశ్‌లో మ నుషుల అక్రమ రవాణా (హ్యూమన్ ట్రా ఫికింగ్)పై అవగాహన పెంచేందుకు ఏపీ మ హిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కీలక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేప థ్యంలో శైలజ నేతృత్వంలో రైల్వే పోలీసులతో కలిసి విజయవాడలో ఈరోజు (శుక్రవారం) ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్ర మం ద్వారా ట్రాఫికింగ్‌పై ప్రజల్లో అవగాహన పెంపుతో పాటు, గుర్తింపు విధానాలపై కూడా వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే డివిజనల్ అధికారులతో కలిసి పనిచేస్తున్నా మని, ముఖ్యంగా యాంటీ హ్యూమన్ ట్రాఫి కింగ్ అంశంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాయపాటి శైలజ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తమిళనాడుకు చెందిన పీఎం నాయక్ హాజరయ్యారని పేర్కొన్నారు. సోషల్ మీడియా ద్వారా యువతను టార్గెట్ చేస్తున్నా రు...ట్రాఫికింగ్ అంటే.. ఒకే రకమైన నేరం



కాదని, ఇది అనేక రూపాల్లో జరుగుతుందని రాయపాటి శైలజ వ్యాఖ్యానించారు. విద్యార్థు లను విదేశాలకు పంపిస్తామని చెప్పి మోసం చేస్తున్నారని తెలిపారు. పలు మార్గాల్లో ట్రాఫి కింగ్ జరుగుతుంతోందని వెల్లడించారు. ముఖ్య ంగా, బాధితులను గుర్తించడం అత్యంత కీలక మని స్పష్టం చేశారు. ప్రస్తుతం ట్రాఫికింగ్ మాఫియా తమ విధానాలను మార్చుకుంటున్నా యని, సోషల్ మీడియా ద్వారా కూడా యువతను టార్గెట్ చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా బీటెక్ చదువుతున్న విద్యార్థులను విదేశాలకు తీసుకెళ్లి, వారిని సైబర్ నేరాల్లో పాల్గొనేలా చేస్తున్నారన్నారు. ఇది సాధారణంగా కనిపించని కొత్త రకం ట్రాఫికింగ్ అని, దీనిపై ప్రత్యేక అవగాహన అవసరమని తెలిపారు. సైకలాజికల్ అవగాహన అవసరం ట్రాఫికింగ్ బాధితులను గుర్తించడం మాత్రమే కాకుండా, వారిని సైకలాజికల్‌గా ఎలా డీల్ చేయాలో కూడా ఈ కార్యక్రమంలో వివరించామని రాయ పాటి శైలజ పేర్కొన్నారు. బాధితులు మానసి కంగా చాలా ఒత్తిడిలో ఉంటారని, అందుకే వారికి సహాయం చేయాలని సూచించారు. అను మానాస్పద వ్యక్తులను గుర్తించేందుకు టెక్నాలజీని కూడా ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా విశాఖపట్నంలో రోబోటిక్ సిస్టమ్ ద్వారా అనుమానాస్పద వ్యక్తులను గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నా యని తెలిపారు. ఇది భవిష్యత్తులో ట్రాఫికింగ్‌ను అరికట్టడంలో కీలక పాత్ర పోషించవచ్చని అభిప్రాయపడ్డారు. కేవలం పోలీసులు మాత్రమే కాదు, ప్రతి ఒక్కరూ కూడా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. తెలియని వ్యక్తులతో జాగ్రత్తగా వ్యవహరించాలని.. సోషల్ మీడియాలో అపరిచితులతో సంబంధాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇలా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉంటే ట్రాఫికింగ్‌ను తగ్గించవచ్చని చెప్పారు. గతంతో పోలిస్తే ట్రాఫికింగ్ కేసులు కొంతవరకు తగ్గాయని వివరించారు. అయితే, కొత్త పద్ధతులు వెలుగులోకి వస్తున్నందున నిరంతర అవగాహన అవసరమని రాయపాటి శైలజ స్పష్టం చేశారు.

# రూ.800 కోట్లతో 706 పురాతన ఆలయాల పునఃనిర్మాణం: మంత్రి ఆనం రామానారాయణ

**నెల్లూరు, ఏప్రిల్ 24:** రాష్ట్రంలో 706 పురాతన ఆలయాల పునఃనిర్మాణానికి రూ.800 కోట్లకు పైగా నిధులు కేటాయించామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం కృష్ణపట్నంలోని శ్రీ సిద్ధేశ్వర స్వామి ప్రాచీన దేవాలయ పునరుద్ధరణకు మంత్రి శంకుస్థాపన చేశారు. నిపుణుల బృందంతో కలసి ఆలయాన్ని మంత్రి ఆనం, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమో హన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాబోయే రెండేళ్లలో రూ.750 కోట్లు కేటాయించి భజన మందిరాల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. గోదావరి పరిసర ప్రాంతాల్లో ఉన్న 43 ఆలయాలకు కూటమి ప్రభుత్వం రూ.52 కోట్లు వెచ్చించిం దని మంత్రి వెల్లడించారు. ఆలయాల పునఃనిర్మాణం అపూర్వమైన ఘట్టమని అభివర్ణిం



చారు. కూటమి ప్రభుత్వం హిందూ జనోద్ధర ణకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆల యాల విశిష్ఠతను కాపాడటంలో కూటమి ప్రభు త్వం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని తెలిపారు. గత ప్రభుత్వంలో దీపారాధనకు కూడా ఆలయాలు నోచుకోక పోవడం బాధాకర మన్నారు. 10, 11 శతాబ్దాల కిందట గండగో పాలపురంగా పిలువబడ్డ ఈ ప్రాంతంలో సిద్ధేశ్వర ఆలయాన్ని నిర్మించారని తెలిపారు. ఆలయాల పునఃనిర్మాణం త్వరతిగతిన జరగా లని ఆదేశించినట్లు చెప్పారు. ఆలయాల పునః నిర్మాణం కోసం శ్రమిస్తున్న కేంద్ర పురావస్తు శాఖ అధికారులను కూటమి ప్రభుత్వం అభినం దిస్తోందని మంత్రి తెలిపారు. బ్యాంకుల్లో ఉన్న ఆలయాల ఫిక్సిడ్ డిపాజిట్లను ఎట్టి పరిస్థితుల్లో ఖర్చు చేయవద్దని.. ఫిక్సిడ్ డిపాజిట్ల నుంచి వచ్చే ఆదాయాలను మాత్రమే వినియోగించ వచ్చని ఆనం సూచించారు. ఆలయ కమిటీలు, బోర్డు మెంబర్ల నియామకంలో గత ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని మండిపడ్డారు. చట్టాలను గౌరవించే నాయకుడు సీఎం చంద్రబాబు అని ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ప్రాచీన పద్ధతుల్లోనే పునఃనిర్మాణం: సోమిరెడ్డి శతాబ్దాల కాలంనాటి సిద్ధేశ్వర ఆలయం పునఃనిర్మాణం జరగడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఆలయాన్ని కూల్చకుండా పునఃనిర్మా ణం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఆలయాన్ని ప్రాచీన పద్ధతుల్లోనే పునఃనిర్మాణం చేస్తున్నారని వివరించారు. ఆలయానికి కావల్సిన నిధులు సిద్ధంగా ఉన్నాయని... దాతలు కూడా సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.

# విద్యుత్ కొనుగోళ్లపై మాట్లాడే హక్కు వైసీపీకి లేదు

**తిరుపతి:** 'లాభాల్లోని విద్యుత్ శాఖను వైసీపీ ప్రభుత్వ హయాంలో విధ్వంసం చేశారు. తొమ్మి దిసార్లు విద్యుత్ చార్జీలను పెంచి.. ప్రజలతో కట్టించిన వైసీపీకి విద్యుత్ కొనుగోళ్లపై మా ట్లాడే నైతిక హక్కు లేదు' అని ఇంధన శాఖ మం త్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో గురువారం 18 మందికి కారుణ్య నియామక పత్రాలను సీఎండీ శివశంకర్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసు లు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావుతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇప్పటివరకు విద్యుత్ శాఖలో 500కుపైగా కారు ణ్య నియామకాలు చేపట్టినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతోనే ఈ నియామకాలు వేగవంతంగా జరుగుతున్నాయని చెప్పా రు. త్వరలోనే ఏఈ స్థాయిలో శాఖాపరమైన నియామకాలు చేపడతామని స్పష్టం చేశారు. పరిశ్రమల రాకతో విద్యుత్ డిమాండు కూడా



గణనీయంగా పెరిగిందన్నారు. డిమాండుకు తగినట్టుగా విద్యుత్ శాఖ కూడా రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తి నమోదు చేస్తోందని వివరించారు. డైరెక్టర్లు కె.గురవయ్య, పి.అయూబ్ ఖాన్, కె.రామ మోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణాదేవి, ఎన్.శోభా వాలెంటీనా, కె.ఆదిశేషయ్య, ఎస్.రమణ, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె.జనార్దన్ నాయుడు, జాయింట్ సెక్రటరీ ఎం.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన సంజూ శాంసన్.





ఐపీఎల్ 18 ఏళ్ల చరిత్రలో ఏ చెన్నై బ్యాటర్‌కు సాధ్యం కాని రికార్డును సంజూ శాంసన్ తన ఖాతాలో వేసుకున్నాడు. వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సంజూ శాంసన్ వీరవిహారం చేశాడు. కేవలం 54 బంతుల్లోనే 101 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో సంజూ కేవలం తన జట్టును గెలిపించడమే కాకుండా, ఐపీఎల్ చరిత్రలో చెన్నై తరపున ఎవరికీ సాధ్యం కాని సరికొత్త రికార్డులను సృష్టించాడు.ఐపీఎల్ చరిత్రలో చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ మధ్య ఎన్నో హోరాహోరీ పోరులు జరిగాయి. కానీ 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్‌పై సెంచరీ బాదిన తొలి చెన్నై బ్యాటర్‌గా సంజూ శాంసన్ రికార్డు సృష్టించాడు. ఇంతకుముందు ముంబైపై రుతురాజ్ గైక్వాడ్ చేసిన 88 పరుగులే అత్యధికం. ఇప్పుడు ఆ రికార్డును చెరిపివేసి సంజూ చరిత్ర పుటల్లోకెక్కాడు.

సంజూ శాంసన్ ఐపీఎల్ 2026లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఈ సీజన్‌లో ఆయనకు ఇది రెండో సెంచరీ. చెన్నై సూపర్ కింగ్స్ చరిత్రలో ఒకే సీజన్‌లో రెండు సెంచరీలు చేసిన రెండో బ్యాటర్‌గా సంజూ నిలిచాడు. 2018లో షేన్ వాట్సన్ ఈ ఘనత సాధించగా, ఇప్పుడు సంజూ ఆ క్లబ్‌లో చేరాడు. ముంబై బౌలర్లను చీల్చి చెండాడుతూ ఆయన చేసిన 101 పరుగుల ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 6 భారీ సిక్సర్లు ఉన్నాయి.చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఐపీఎల్‌లో అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్ల జాబితాలో సంజూ శాంసన్ ఇప్పుడు అగ్రస్థానానికి చేరుకున్నాడు. మురళీ విజయ్, షేన్ వాట్సన్, రుతురాజ్ గైక్వాడ్ తలో రెండు సెంచరీలు చేయగా, సంజూ కూడా తన రెండో సెంచరీతో వారి సరసన చేరాడు. వాంఖడే స్టేడియం సంజూకి బాగా కలిసొస్తుందని ఈ మ్యాచ్ మరోసారి నిరూపించింది.

కేవలం ఐపీఎల్ లోనే కాకుండా ఓవరాల్ టీ20 క్రికెట్‌లో కూడా సంజూ శాంసన్ రికార్డులు సృష్టిస్తున్నాడు. టీ20 ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన భారతీయ బ్యాటర్ల జాబితాలో

# చంపక్ కుక్కతో ధోనీ బాబు కుస్తీ..



ఐపీఎల్ 2026లో ఎల్–క్లాసికోగా పిలవబడే ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ పోరుకు రంగం సిద్ధమైంది. అయితే, ఈ మ్యాచ్ కంటే ముందే ఎంఎస్ ధోనీకి సంబంధించిన ఒక క్రేజీ వీడియో సోషల్ మీడియాను ఊపేస్తోంది. గాయం కారణంగా ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడని ధోనీ.. ప్రాక్టీస్ సెషన్‌లో ఒక రోబోట్ కుక్కతో సరదాగా గడిపిన దృశ్యాలు అభిమానులను కట్టిపడేస్తున్నాయి. ముంబై ఇండియన్స్‌తో జరిగే భారీ పోరుకు ముందు ధోనీ తనలోని సరదా కోణాన్ని బయటపెట్టారు. చంపక్ అనే రోబోట్ డాగ్‌తో ధోనీ ఆడుకుంటున్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. అందులో ధోనీ నేలపై పడుకుని రోబోట్ కుక్క చేసే విన్యాసాలను అనుకరిస్తూ వ్యాయామం చేయడం కనిపిస్తోంది. అయితే, సరదాగా సాగుతున్న ఈ సమయంలో ధోనీ ఒక్కసారిగా వెనుకకు వెళ్లే క్రమంలో కాస్త గట్టిగా జారిపడ్డారు. ఇది చూసిన అభిమానులు ఆయన గాయం గురించి ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ, ధోనీ మాత్రం చిరునవ్వుతో దానిని తేలికగా తీసుకున్నారు.

ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే ధోనీ క్వాడ్రిసెప్స్ స్ట్రెయిన్ (కండరాల గాయం) బారిన పడ్డారు. దీనివల్ల ఆయన తొలి 6 మ్యాచ్‌లకు దూరమయ్యారు. జట్టుతో కలిసి ట్రావెల్ చేయకుండా కేవలం చెన్నైలోనే ఉండి కోలుకున్నారు. అయితే బుధవారం వాంఖడే స్టేడియంలో ధోనీ ప్రాక్టీస్ కిట్ ధరించి బ్యాటింగ్, వికెట్ కీపింగ్ ప్రాక్టీస్ చేయడం చూస్తుంటే.. ముంబైతో మ్యాచ్‌లో ఆయన ఆడే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. నెట్స్‌లో గంటపాటు బ్యాటింగ్ చేసిన ధోనీ, కొన్ని బంతులను స్టాండ్స్‌లోకి పంపడం విశేషం.

ఈ సీజన్ ఎల్–క్లాసికోలో ఇద్దరు దిగ్గజాల లభ్యతపై సందిగ్ధం కొనసాగుతోంది. ముంబై స్టార్ రోహిత్ శర్మ హ్యామ్‌స్ట్రింగ్ గాయం కారణంగా గత 10 రోజులుగా విశ్రాంతి తీసుకుంటున్నారు. బుధవారం ఆయన బ్యాటింగ్ ప్రాక్టీస్ చేసినప్పటికీ, తుది నిర్ణయం టాస్ సమయంలోనే వైద్య బృందం తీసుకుంటుంది. ధోనీ విషయంలో కూడా బౌలింగ్ కోచ్ ఎరిక్ సిమన్స్ ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మెడికల్ టీమ్, స్వయంగా ధోనీ సంతృప్తి చెందితేనే మైదానంలోకి అడుగుపెడతారని తెలిపారు.వాంఖడే స్టేడియం రోహిత్, ధోనీలకు పుట్టినిల్లు లాంటిది. రోహిత్ ముంబైని 5 సార్లు ఛాంపియన్‌గా నిలబెడితే, ధోనీ ఇదే మైదానంలో 2011 ప్రపంచ కప్ సిక్సర్ బాదారు. కాబట్టి ఈ ఇద్దరూ ఈ రాత్రి మ్యాచ్‌లో తలపడితే చూడాలని కోట్లాది మంది ఎదురుచూస్తున్నారు. గాయాల మధ్య కూడా వీరిద్దరూ ప్రాక్టీస్‌లో చెమటోడ్చడం చూస్తుంటే, ఒకరు బ్యాటింగ్‌లో మెరుపులు మెరిపిస్తే, మరొకరు ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చే అవకాశం ఉందని సమాచారం.

## బంగారం ధరలు

manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play | App Store

GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 154040 | 10gms |
| 22 kt | ₹ | 141120 | 10gms |
| SILVER | ₹ | 2,75,000 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888

# సంక్షోభంలో సాఫ్ట్‌వేర్.. ప్రమాదంలో మైక్రోసాఫ్ట్, మెటాకు చెందిన 23,000 మంది ఉద్యోగులు!




టెక్ ప్రపంచంలో అగ్రగామి సంస్థలైన మైక్రోసాఫ్ట్, మెటా ప్లాట్‌ఫామ్స్ తీసుకున్న తాజా నిర్ణయాలు వేలాది మంది ఉద్యోగుల భవిష్యత్తును ప్రశ్నార్థకం మారనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ) రంగంలో పట్టు సాధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఉద్యోగుల కొంపముంచుతోంది. ఈ క్రమంలోనే భారీ పెట్టుబడులు, పెరిగిన వ్యయాలు ఈ సంస్థలను కఠిన నిర్ణయాల దిశగా నడిపించాయి. ఖర్చులను తగ్గించుకోవడానికి ఈ రెండు దిగ్గజ సంస్థలు సుమారు 23,000 మంది ఉద్యోగులపై ప్రభావం చూపే ప్రణాళికలను రూపొందించాయి.సోషల్ మీడియా దిగ్గజం మెటా తన అంతర్గత మెమోలో ఈ ప్రకటన చేసింది. సంస్థలోని మొత్తం సిబ్బందిలో 10 శాతం అంటే సుమారు 8,000 మందిని తొలగించనున్నట్లు పేర్కొంది. మే 20 నుంచి ప్రారంభం కానున్న ఈ ప్రక్రియతో పాటు, సంస్థలోని 6,000 ఖాళీలను కూడా భర్తీ చేయకూడదని నిర్ణయించుకుంది. కంపెనీని మరింత సమర్థవంతంగా, చురుకుగా మార్చే ఉద్దేశంతోనే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు మెటా స్పష్టం చేసింది. మరోవైపు, మైక్రోసాఫ్ట్ తన అమెరికా ఉద్యోగుల కోసం భారీ స్వచ్ఛంద పదవీ విరమణపథకాన్ని ప్రకటించింది. అమెరికాలోని 1.25 లక్షల మంది ఉద్యోగులలో దాదాపు 7 శాతం మంది, అంటే 8,750 మంది ఈ ఆఫర్‌కు అర్హులుగా తెలుస్తోంది. మైక్రోసాఫ్ట్ చరిత్రలోనే ఇది అతిపెద్ద బైఅవుట్ కార్యక్రమంగా నిలవనుంది.

ప్రస్తుతం టెక్ రంగం మొత్తం చా× మంత్రం జపిస్తోంది. మైక్రోసాఫ్ట్ ప్రపంచవ్యాప్తంగా కొత్త డేటా సెంటర్ల నిర్మాణంతో పాటు జపాన్, ఆస్ట్రేలియాల్లో బిలియన్ల కొద్దీ పెట్టుబడులు పెడుతోంది. మెటా సైతం ఏఐ భాగస్వామ్యాల కోసం రికార్డు స్థాయి వ్యయం చేస్తోంది. చా× ద్వారా పెట్టుబడుల భారం తగ్గించుకోవాలని దిగ్గజ సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. కృత్రిమ మేధ కోసం చేస్తున్న భారీ ఖర్చులను సమతుల్యం చేయడం కోసం సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాగే తక్కువ మానవ వనరులతో సాంకేతికత ద్వారా ఎక్కువ ఫలితాలను సాధించాలని సాఫ్ట్‌వేర్ సంస్థలు భావిస్తున్నాయి. మారుతున్న మార్కెట్ పునర్నిర్మించాలనుకుంటున్నాయి. టెక్ రంగ మనుషుల కంటే మెషీన్ లెర్నింగ్, ఏఐ మౌలిక సదుపాయాలకే ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఈ ధోరణి కొనసాగితే, రాబోయే రోజుల్లో టెక్ రంగంలో మరిన్ని ఉద్యోగ కోతలు తప్పవనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# క్రెడిట్ కార్డు క్యాష్‌బ్యాక్, రివార్డులపై ట్యాక్స్ ఉంటుందా..?




ఈ రోజుల్లో క్రెడిట్ కార్డులు దాదాపు ప్రతి ఒక్కరు వాడుతున్నారు. కానీ నెలవారీ బిల్లు జనరేట్ అయిన వెంటనే, ఒక పెద్ద ప్రశ్న తలెత్తుతుంది. స్టేట్‌మెంట్ అందిన వెంటనే బిల్లు చెల్లించాలా, లేదా గడువు తేదీ వరకు వేచి ఉండటం మంచిదా? బిల్లు చెల్లింపు సమయం మీ క్రెడిట్ స్కోర్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది కాబట్టి ఈ గందరగోళం తరచుగా వినియోగదారులలో కొనసాగుతుంది. ఈ విషయంలో సరైన దశలను, అది మీ ఆర్థిక జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో చూద్దాం..మీ ఇమెయిల్ లేదా ఫోన్‌లో క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్ సందేశం వచ్చినప్పుడు, చాలా మంది గడువు తేదీ వరకు వేచి ఉంటే వారి జ×దీ×ూ స్కోరు పడిపోతుందేమో అని ఆందోళన చెందుతారు. వాస్తవం ఏమిటంటే మీరు స్టేట్‌మెంట్ వచ్చిన వెంటనే చెల్లించాలా లేదా గడువు తేదీలోపు మీ బిల్లును చెల్లించడానికి గ్రేస్ పీరియడ్‌ని ఉపయోగించాలా అనేది మీ క్రెడిట్ స్కోరుకు పట్టింపు లేదు. మీ చెల్లింపు బ్యాంకు నిర్దేశించిన గడువులోపు జరిగితే, మీ ఆర్థిక రికార్డు పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. మీ ఆర్థిక సౌలభ్యం, నగదు లభ్యతను బట్టి మీరు ఏదైనా ఎంపికను ఎంచుకోవచ్చుగడువు తేదీ వరకు వేచి ఉండటంలో తప్పు లేదు, కానీ నిర్లక్ష్యం కారణంగా ఈ గడువు దాటితే, మీకు నిజమైన ఇబ్బంది మొదలవుతుంది. బ్యాంకు గడువు తర్వాత చెల్లింపు చేయడం ఆలస్య చెల్లింపుగా పరిగణించబడుతుంది. ఇది మీ మొత్తం క్రెడిట్ చరిత్రను తీవ్రంగా దెబ్బతీసే తీవ్రమైన తప్పు. మీ జ×దీ×ూ స్కోరు దెబ్బతిన్న తర్వాత, భవిష్యత్తులో గృహ రుణం, కారు రుణం లేదా కొత్త కార్డు పొందడం చాలా కష్టం అవుతుంది. అందువల్ల, బిల్లులను సకాలంలో చెల్లించడం ఆర్థిక ప్రాధాన్యతగా చేసుకోవడం చాలా ముఖ్యం.క్రెడిట్ కార్డ్ బిల్లింగ్ స్టేట్‌మెంట్‌లలో ఎల్లప్పుడూ రెండు రకాల మొత్తాలు కనిపిస్తాయి. మొత్తం బకాయి, కనీస బకాయి. కనీస మొత్తాన్ని లేదా కనీస బకాయిని చెల్లించడం వల్ల బ్యాంకు జరిమానాలను నివారించవచ్చని, వారి శ్రేయస్సును నిర్ధారిస్తుందని ప్రజలు తరచుగా అనుకుంటారు. అయితే ఆర్థిక దృక్కోణం నుండి, ఇది ఒక పెద్ద ఉచ్చు అని నిరూపించబడింది. మిగిలిన మొత్తం అంటే కనీస మొత్తం, వచ్చే నెలకు ముందుకు తీసుకెళ్లబడుతుంది. బ్యాంకులు దానిపై గణనీయమైన వడ్డీని వసూలు చేస్తాయి. ఈ అలవాటు క్రమంగా గణనీయమైన అప్పుకు దారితీస్తుంది. మీ క్రెడిట్ స్కోర్‌పై దాని ప్రతికూల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. ఎల్లప్పుడూ పూర్తి బిల్లును చెల్లించండి.

# రికార్డ్ స్థాయిలో తిరిగి పుంజుకున్న రూపాయి విలువ! 13 ఏళ్లలో తొలిసారి!



భారత కరెన్సీ మార్కెట్‌లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. =దీ× తీసుకున్న రెండు దశల కఠిన చర్యలు మార్కెట్‌ను ఒక్కసారిగా కుదిపేశాయి. ఈ చర్యల ప్రభావంతో గురువారం రూపాయి విలువ 1.8 శాతం పెరిగి 93.10 వద్ద ముగిసింది. ఇది దాదాపు 13 ఏళ్లలో అత్యంత భారీ ఒక్కరోజు లాభంగా నిలవడంతో పాటు, రూపాయి–డాలర్ సమతుల్యతను తాత్కాలికంగా మార్చింది. గత కొన్ని నెలలుగా రూపాయి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటూ వచ్చింది. విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, గ్లోబల్ వాణిజ్య ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదల వంటి కారణాల వల్ల 2026 ఆర్థిక సంవత్సరంలో రూపాయి దాదాపు 10 శాతం వరకు పడిపోయింది.మార్చి నెలలోనే అదనంగా 4 శాతం క్షీణించడం పరిస్థితిని మరింత తీవ్రతరం చేసింది. ఈ నేపథ్యంలో ఆర్‌బిఐ సాధారణంగా అనుసరించే డాలర్ విక్రయాలు, వడ్డీ రేట్ల మార్పులు వంటి చర్యలు సరిపోకపోవడంతో, మరింత కఠిన నిర్ణయాలకు దిగింది. ప్రత్యేకంగా బ్యాంకులు ఆన్‌షోర్, ఆఫ్‌షోర్ మార్కెట్ల మధ్య ధరల వ్యత్యాసాన్ని ఉపయోగించుకుని ఆర్బిట్రేజ్ ట్రేడింగ్ ద్వారా లాభాలు ఆర్జిస్తున్నాయని ఆర్‌బిఐ గుర్తించింది. ఈ ప్రక్రియలో డాలర్‌కు కృత్రిమ డిమాండ్ పెరగడంతో రూపాయి మరింత బలహీనపడుతోంది. ఈ పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు, బ్యాంకుల నికర ఓపెన్ పొజిషన్‌ను కేవలం 100 మిలియన్ డాలర్లకు పరిమితం చేస్తూ ఆర్‌బిఐ ఆదేశాలు జారీ చేసింది.ఈ నిర్ణయం వల్ల పెద్ద ఎత్తున డాలర్ పొజిషన్లను తగ్గించాల్సి వచ్చిన బ్యాంకులు, మార్కెట్‌లో డాలర్లను అమ్మడం ప్రారంభించాయి. దాంతో సరఫరా పెరిగి రూపాయి బలపడింది. అయితే ఈ చర్యలతో బ్యాంకింగ్ రంగంపై ఒత్తిడి పెరిగింది. నిఫ్టీ బ్యాంక్ సూచీ సుమారు 4 శాతం పడిపోవడం మార్కెట్‌లోని ఆందోళనను ప్రతిబింబించింది. విశ్లేషకుల అంచనా ప్రకారం ఈ మార్పుల వల్ల బ్యాంకులకు వేల కోట్ల రూపాయల నష్టం సంభవించే అవకాశం ఉంది. మొత్తంగా చూస్తే ఆర్‌బిఐ చర్యలు కేవలం తాత్కాలిక జోక్యం కాకుండా, కరెన్సీ మార్కెట్‌లో నియంత్రణను బలోపేతం చేసే దిశగా తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాలుగా భావించబడుతున్నాయి. భవిష్యత్తులో గ్లోబల్ ఆర్థిక పరిస్థితులు, మూలధన ప్రవాహాలు రూపాయి దిశను నిర్ణయించనున్నాయి.



## పొద్దున్నే ఆ ఒక్క జ్యూస్ తాగడం వల్లే.. 66 ఏళ్ల వయసులో నాగార్జున జుట్టు రహస్యం ఇదే..

సినీ పరిశ్రమలో బతికితే అక్కినేని నాగార్జునలాగా బతకాలి అని చాలామంది హీరోలు అంటుంటారు. 66 ఏళ్ల వయసులో పాతికేళ్ల కుర్రాడిలా కనిపిస్తూ యంగ్ హీరోలకు పోటీ ఇస్తున్నారు నాగ్. అంతేకాదు.. ఆయన లాంగ్ హెయిర్ స్టైల్ కు ఫ్యాన్స్ సైతం ఆశ్చర్యపోతున్నారు. ఆయన సంపదను పక్కన పెడితే, నాగార్జున జీవనశైలి, శరీరం నిర్వహణ, ఆహారపు అలవాట్లు ఎంతోమందికి ఆదర్శం. ఈ ఆరోగ్య రహస్యాలను ఆయన వ్యక్తిగత మేకప్ మ్యాన్ చంద్ర ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో వెల్లడించారు.నాగార్జున వారంలో ఐదు రోజులు మితంగా సాధారణ ఆహారాన్ని తీసుకుంటారు. అల్పాహారంలో ఒక ఇడ్లీ, వడ లేదా గారె వంటివి మాత్రమే తింటారు. ఆయన ఆకలేసినప్పుడు మాత్రమే తినడానికి ప్రాధాన్యత ఇస్తారు. మధ్యాహ్న భోజనంలో తప్పనిసరిగా బెండకాయ, హాట్ చిప్స్ ఉంటాయి. అన్నం దంపుడు బియ్యంతో వండినది అయి ఉండాలి, అది కూడా మనం తినలేనంత మెత్తగా, ముద్దలాగా ఉండాలని ఆయన ఇష్టపడతారు. రసం, ఒక అరటిపండు కూడా భోజనంలో భాగం. శనివారం రాత్రి నాగార్జునకి పాంప్లెట్ చేపలు చాలా ఇష్టం, ఒకటి లేదా రెండు చేపలు తింటారు. ఈ చేపలను వెల్లుల్లి, అల్లం, మిరియాలు, ఆలివ్ ఆయిల్‌తో ప్రత్యేకంగా తయారు చేస్తారు. ఆదివారం రెండు మూడు ముక్కల మటన్ లేదా చికెన్ తీసుకుంటారు.నాగార్జున వారంలో ఐదు రోజులు మితంగా సాధారణ ఆహారాన్ని తీసుకుంటారు. అల్పాహారంలో ఒక ఇడ్లీ, వడ లేదా గారె వంటివి మాత్రమే తింటారు. ఆయన ఆకలేసినప్పుడు మాత్రమే తినడానికి ప్రాధాన్యత ఇస్తారు. మధ్యాహ్న భోజనంలో తప్పనిసరిగా బెండకాయ, హాట్ చిప్స్ ఉంటాయి. అన్నం దంపుడు బియ్యంతో వండినది అయి ఉండాలి, అది కూడా మనం తినలేనంత మెత్తగా, ముద్దలాగా ఉండాలని ఆయన ఇష్టపడతారు. రసం, ఒక అరటిపండు కూడా భోజనంలో భాగం. శనివారం రాత్రి నాగార్జునకి పాంప్లెట్ చేపలు చాలా ఇష్టం, ఒకటి లేదా రెండు చేపలు తింటారు. ఈ చేపలను వెల్లుల్లి, అల్లం, మిరియాలు, ఆలివ్ ఆయిల్‌తో ప్రత్యేకంగా తయారు చేస్తారు. ఆదివారం రెండు మూడు ముక్కల మటన్ లేదా చికెన్ తీసుకుంటారు.నాగార్జున ప్రతిరోజూ క్రమం తప్పకుండా జిమ్ చేస్తారు. ఉదయం షూటింగ్‌కు రాగానే ఒక పెద్ద రాగి గ్లాసు నిండా ప్రత్యేక జ్యూస్‌ను ఖాళీ కడుపుతో తాగుతారు. ఈ జ్యూస్‌లో నిమ్మకాయ, ఉసిరికాయ, క్యారెట్, బీట్‌రూట్, పటికబెల్లం లేదా తేనె కలిపి ఇస్తారు. ఇదే ఆయన జుట్టు రాలకపోవడానికి ప్రధాన రహస్యమని చంద్ర తెలిపారు. అన్నమయ్య సినిమా మినహా, నాగార్జున తన కెరీర్‌లో విగ్గులు ఎక్కువగా ఉపయోగించలేదని చంద్ర పేర్కొన్నారు.నాగార్జున ప్రతిరోజూ క్రమం తప్పకుండా జిమ్ చేస్తారు. ఉదయం షూటింగ్‌కు రాగానే ఒక పెద్ద రాగి గ్లాసు నిండా ప్రత్యేక జ్యూస్‌ను ఖాళీ కడుపుతో తాగుతారు. ఈ జ్యూస్‌లో నిమ్మకాయ, ఉసిరికాయ, క్యారెట్, బీట్‌రూట్, పటికబెల్లం లేదా తేనె కలిపి ఇస్తారు. ఇదే ఆయన జుట్టు రాలకపోవడానికి ప్రధాన



## ఎన్నికల్లో ఓటేసిన తర్వాత త్రిష షేర్ చేసిన తొలి పోస్ట్ ఏంటో తెలుసా?

గత కొన్ని రోజులుగా ఎంతో ఉత్కంఠ రేపిన తమిళనాడు ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈసారి డీఎంకే, అన్నాడీఎంకేతో పాటు కోలీవుడ్ స్టార్ విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం(టీవీకే)' పార్టీ కూడా ఎన్నికల బరిలోకి దిగింది. మొత్తం 234 అసెంబ్లీ స్థానాల్లోనూ విజయ్ పార్టీ పోటీ చేస్తోంది. ఇక విజయ్ కూడా తిరుచురాపల్లి ఈస్ట్, పెరంబూర్ నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నారు. కాగా గురువారం (ఏప్రిల్ 23)న జరిగిన పోలింగ్ లో భారీ ఓటింగ్ నమోదైంది. సామాన్యులతో పాటు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు భారీ ఎత్తున తరలివచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. టీవీకే అధినేత హీరో విజయ్, రజనీకాంత్, అజిత్, ధనుష్, శ్రుతి హాసన్, కమల్ హాసన్, త్రిష, ఖుష్బూ, శివ కార్తికేయన్, డైరెక్టర్ అట్లీ తదితర ప్రముఖులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేశారు. అయితే వీరిలో అందరి దృష్టిని ఆకర్షించింది త్రిష అని చెప్పొచ్చు. ఎందుకంటే గత కొన్ని రోజులుగా విజయ్‌తో ఆమె ప్రేమలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ రూమర్లకు బలం చేకూరుస్తూ ఇద్దరూ కూడా జంటగా ఓ పెళ్లి వేడుకకు హాజరయ్యారు. దీంతో వీరు కూడా త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారనే వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఓటు వేయడానికి వచ్చిన త్రిషపై మీడియా ప్రత్యేక దృష్టి పెట్టింది. అయితే త్రిష మాత్రం సింపుల్‌గా తన తల్లితో వచ్చి ఓటు వేసి వెళ్లిపోయింది.

## దడపుట్టించే సైకో క్రైమ్ థ్రిల్లర్ ఇది.. చూడటం మొదలు పెడితే కళ్ళు తిప్పరంతే

:




ప్రస్తుతం ఓటీటీలో సస్పెన్స్, క్రైమ్ థ్రిల్లర్ సినిమాలదే హవా. భాషతో సంబంధం లేకుండా ఈ జానర్ సినిమాలు, సిరీస్ లను చూసేస్తున్నారు ఆడియెన్స్. ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగానే ఓటీటీ సంస్థలు కూడా ఇంట్రెస్టింగ్ క్రైమ్ థ్రిల్లర్ సినిమాలు, వెబ్ సిరీస్ లను ఆయా భాషల్లోకి అనువాదం చేసి మరీ స్ట్రీమింగ్ కు తీసుకొస్తున్నాయి. అలా కొన్ని రోజుల క్రితం ఓటీటీలోకి వచ్చిన ఓ వెబ్ సిరీస్ టాప్ ట్రెండింగ్ లో కొనసాగుతోంది. సాధారణంగా ఇలాంటి క్రైమ్ థ్రిల్లర్ల మూవీస్, వెబ్ సిరీస్ లలో కిల్లర్ లేదా క్రిమినల్ ఎవరన్నది చివరి దాకా రివీల్ చేయరు. కానీ ఈ సిరీస్ లో మాత్రం రెండో ఎపిసోడ్ లోనే సీరియల్ కిల్లర్ ను రివీల్ చేస్తారు. అతను హత్యలు ఎలా చేస్తున్నాడో చూపిస్తారు. అయినా ఈ సిరీస్ ఆసక్తిని కోల్పోదు. ఈ సిరీస్ కథ మొత్తం ఓ సీరియల్ కిల్లర్ కేసు చుట్టూనే తిరుగుతుంది. అతి చిన్న వయస్సులో ముంబై నగరానికి డీసిపి అయిన రీటా ఫెరారియా ఈ కేసును ఒక ఛాలెంజింగ్ గా తీసుకుంటుంది. ఉన్నట్లుండి నగరంలో వరుసగా హత్యలు జరుగుతూ ఉంటాయి. ఆ హత్యలు కూడా ఒకే పంథాలో జరుగుతుంటాయి. ఓ సీరియల్ కిల్లర్ పోలీసులకు ఒక చిన్న క్లూ కూడా వదలకుండా చాలా పకడ్బందీగా ఈ మర్డర్లు చేస్తుంటాడు.

## అదిరిపోయే చీర కట్టులో స్టార్..! ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆకట్టుకునే స్టైల్‌లో బ్యూటీ



'రాజా శివాజీ' ట్రైలర్ లాంచ్ వేడుకలో నటి జెనీలియా దేశ్‌ముఖ్ అందరి దృష్టిని ఆకర్షించింది. తన భర్త రితేష్ దేశ్‌ముఖ్‌తో కలిసి నటించిన ఈ ప్రతిష్టాత్మక చిత్రం ప్రమోషన్స్ కోసం ఆమె పక్కా మహారాష్ట్రీయ సంప్రదాయ శైలిని ఎంచుకుంది. సంస్కృతిని మించిన ఫ్యాషన్ స్టేట్‌మెంట్ మరొకటి ఉండదని నిరూపిస్తూ, జెనీలియా నౌవారీ చీరలో దేవతలా మెరిసిపోయింది. తన మూలాలకు దగ్గరగా ఉండే ఈ వేషధారణలో ఆమె చూపిన హుందాతనం నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. తన లుక్ గురించి ఇన్ స్టాగ్రామ్‌లో స్పందిస్తూ, "నా మనసుకు దగ్గరగా ఉండే నౌవారీ చీరను ధరించాను. ఇది నా మూలాలకు గుర్తు. హిమ్రూ నేత, అహింసా సిల్క్ దీనిని మరింత ప్రత్యేకం చేశాయి" అని జెనీలియా పేర్కొన్నారు.హిమ్రూ నేత రాజసంమరాఠీ సంప్రదాయానికి నిలువుటద్దంలా నిలిచింది నటి జెనీలియా. తన భర్త రితేష్ ప్రతిష్టాత్మక చిత్రం 'రాజా శివాజీ' ట్రైలర్ లాంచ్‌లో పింక్ కలర్ నౌవారీ చీరలో మెరిసిపోయిన ఈ భామ, భారతీయ చేనేత వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. తన మూలాలను ప్రతిబింబించేలా ఆమె ఎంచుకున్న ఆ అద్భుతమైన వేషధారణ విశేషాలేంటో తెలుసుకుందాం..జెనీలియా ఈ వేడుక కోసం 'రైరీ బై శ్రేయా దేశ్‌ముఖ్' బ్రాండ్ రూపొందించిన సాఫ్ట్ పింక్ కలర్ నౌవారీ చీరను ధరించారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన 'హిమ్రూ' నేతతో, అహింసా సిల్క్ ఫ్యాబ్రిక్‌తో తయారైన ఈ చీర రాజసాన్ని ఉట్టిపడేలా చేసింది. దీనికి జతగా భారీ బంగారు రంగు ఎంబ్రాయిడరీ ఉన్న పింక్ దుపట్టాను ఆమె ధరించారు. ఈ కలర్ కాంబినేషన్ జెనీలియాకు ఒక సున్నితమైన మరియు శక్తివంతమైన రూపాన్ని ఇచ్చింది. కేవలం అందం కోసమే కాకుండా, చేనేత కళాకారుల నైపుణ్యాన్ని గౌరవించేలా ఆమె ఈ ఎంపిక చేయడం విశేషం.సంప్రదాయ అభరణాలతోమరాఠీ సంప్రదాయ లుక్ అంటేనే ఆభరణాల ప్రత్యేకత. జెనీలియా తన హెరిటేజ్ లుక్‌ను పూర్తి చేయడానికి 'నాథ్' (ముక్కు పుడక), ఆకుపచ్చని చంద్రకోర్ బిందీని ఎంచుకున్నారు. సన్జానీ, రాబ్తా బై రాహుల్ వంటి బ్రాండ్ల నుండి సేకరించిన భారీ లేలుక్‌ను పూర్తి చేయడానికి 'నాథ్' (ముక్కు పుడక), యర్డ్ నెక్లెస్‌లు, చేతులకు నిండుగా గాజులు ధరించి ఒక అసలైన మరాఠీ ఇల్లాలులా కనిపించారు. క్లాసిక్ బన్ హెయిర్ స్టైల్, పూల అలంకరణ ఆమె గ్రేస్‌ను మరింత పెంచాయి.'అపరాజిత టూర్' రూపొందించిన ట్రెడిషనల్ శాండల్స్ ఈ లుక్‌కు ఫినిషింగ్ టచ్ ఇచ్చాయి. స్టైలిస్ట్ కరిష్మా గులాటి ఆధ్వర్యంలో జెనీలియా మేకోవర్ అద్భుతంగా కుదిరింది. రితేష్ దేశ్‌ముఖ్ ఛత్రపతి శివాజీ మహారాజ్ పాత్రలో కనిపిస్తుండగా, జెనీలియా ఆయన భార్య 'సాయిబాయి' పాత్రను పోషిస్తున్నారు. ట్రైలర్‌లో యుద్ధ సన్నివేశాలు, శివాజీ మహారాజ్ స్వరాజ్య పోరాటం ప్రేక్షకుల్లో ఉత్కంఠను రేపుతున్నాయి.



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో తనదైన నటనతో ప్రత్యేక ముద్ర వేసుకున్న హీరోయిన్ ఆమె. హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లో ఆమె ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించారు. తెలుగులో స్టార్ హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకుని తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. అంతేకాదు అప్పట్లో ఆమె కుర్రాళ్ల డ్రీమ్ గర్ల్. అయితే గత కొన్నేళ్లుగా ఆమె పూర్తిస్థాయిలో బాలీవుడ్ సినిమాలకే పరిమితమయ్యారు. తాజా సమాచారం ప్రకారం, ఆ హీరోయిన్ సుమారు 6 ఏళ్ల విరామం తర్వాత మళ్లీ దక్షిణాది చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు.

కన్నడ పీరియడ్ యాక్షన్ డ్రామా 'మ్యాక్స్' () ద్వారా ఆమె మళ్లీ సౌత్ ప్రేక్షకులను పలకరించబోతున్నారు. కిచ్చా సుదీప్ హీరోగా నటిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రంలో టబు ఒక కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమా షూటింగ్ లో ఆమె ఇప్పటికే పాల్గొన్నట్లు తెలుస్తోంది. కేవలం కన్నడలోనే కాకుండా, ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానున్న నేపథ్యంలో టబు పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఇప్పటికే ఆమె విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్ కాంబోలో వస్తున్న ప్రాజెక్టులో నటిస్తున్న సంగతి తెలిసిందే.కన్నడ పీరియడ్ యాక్షన్ డ్రామా 'మ్యాక్స్' (మీఖఇ) ద్వారా ఆమె మళ్లీ సౌత్ ప్రేక్షకులను పలకరించబోతున్నారు. కిచ్చా సుదీప్ హీరోగా నటిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రంలో టబు ఒక కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమా షూటింగ్ లో ఆమె ఇప్పటికే పాల్గొన్నట్లు తెలుస్తోంది. కేవలం కన్నడలోనే కాకుండా, ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానున్న నేపథ్యంలో టబు పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఇప్పటికే ఆమె విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్ కాంబోలో వస్తున్న ప్రాజెక్టులో నటిస్తున్న సంగతి తెలిసిందే.టబు తెలుగులో వెంకటేశ్ సరసన 'కూలీ నంబర్ 1', నాగార్జున జోడిగా 'నిన్నే పెళ్లాడతా', 'ఆవిడ మా ఆవిడే' వంటి చిత్రాలతో స్టార్ హీరోయిన్ గా వెలిగిపోయారు. అలాగే మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణతో సైతం 'అల వైకుంఠపురములో' సినిమాలో ఒక ముఖ్య పాత్రలో కనిపించి మెప్పించారు. ఆ తర్వాత మళ్లీ ఆమె సౌత్ వైపు చూడలేదు. ఇప్పుడు సుదీప్ సినిమాతో కన్నడలోకి కలిగిస్తోంది.టబు తెలుగులో వెంకటేశ్ సరసన 'కూలీ నంబర్ 1', నాగార్జున జోడిగా 'నిన్నే పెళ్లాడతా', 'ఆవిడ మా ఆవిడే' వంటి చిత్రాలతో స్టార్ హీరోయిన్ గా వెలిగిపోయారు. అలాగే మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణతో సైతం నటించింది. ఆమె చివరిగా తెలుగులో అల్లు అర్జున్ నటించిన 'అల వైకుంఠపురములో' సినిమాలో ఒక ముఖ్య పాత్రలో కనిపించి మెప్పించారు. ఆ తర్వాత మళ్లీ ఆమె సౌత్ వైపు చూడలేదు.

## చిరంజీవి, నాగార్జున, బాలకృష్ణతో బ్లాక్ బస్టర్ హిట్స్

PRINTED,PUBLISHED, OWNED BY TEHELKA MEDIA NETWORK , DIGITAL NEWS .Regd no : 2019/ 28814 ,EDITOR: K.CHANDRA SHEKHAR,
EXCUTIVE EDITOR : K. SRINIVAS RAO,G6,Madhuranagar,yousufguda,HYDERABAD-500045.e-mail:Tehelkamedianetworks@gmail.com